teenmaardesk@gmail.com
RNI no TELTEL/2021/86151

# తీన్మార్

నేటి వాస్తవాలు... తెలుగు దిన పత్రిక

ములుగు | సంపుటి : 02 | సంచిక : 360 | చీఫ్ ఎడిటర్ : రెడ్డి శేఖర్ | శుక్రవారం | 3 మే 2024 | పేజీలు : 08 | వెల ₹5

Published from Mulugu Circulated by Warangal, Khammam, Hyderabad, Nalgonda, Mahabubnagar, Rangareddy,Medak, Karimnagar,Nizamabad, Adilabad.

## తెలంగాణలో మాట్లాడితే ఢిల్లీలో ఎందుకు పెడుతారు

### బీజేపీని ప్రశ్నించిన రేవంత్‌రెడ్డి



హైదరాబాద్, మే 02 (తీన్మార్ న్యూస్): తాను తెలంగాణలో మాట్లాడితే ఇక్కడ కేసు పెట్టకుండా ఢిల్లీలో ఎందుకు పెట్టారని రేవంత్‌రెడ్డి ప్రశ్నించారు. ఇక్కడ ఉన్న బీజేపీ ఎంపీలు తనపై ఎందుకు ఫిర్యాదు చేయలేదని అడిగారు. దేశ ప్రధానిగా మోదీని గౌరవిస్తానని, కానీ గుజరాత్ వాడిగా తెలంగాణకు వచ్చి తిడుతూ, శపించడం ఏంటని ప్రశ్నించారు. తెలంగాణలో గత పదేండ్లుగా కాంగ్రెస్ కార్యకర్తలపై కేసులు, అక్రమ అరెస్టులు, హత్యలు చేసి భయపెట్టాలని చూస్తే

మిగతా 2 లో

## ఫోన్ ట్యాపింగ్ కేసును నీరుగార్చుతున్న ప్రభుత్వం

**కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు కుమ్మక్కై బీజేపీపై ఎదురుదాడి**

**బీజేపీ సీనియర్ నేత బండి సంజయ్ ఆరోపణలు**



తెలంగాణ బ్యూరో, మే 02 (తీన్మార్ న్యూస్): ఫోన్ ట్యాపింగ్ కేసును తెలంగాణ ప్రభుత్వం నీరుగార్చిందని కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు కుమ్మక్కై బీజేపీపై ఎదురుదాడి చేస్తున్నాయని బీజేపీ సీనియర్ నేత బండి సంజయ్ ఆరోపించారు. గతంలో కేసీఆర్ మాదిరిగానే ఇప్పుడు రేవంత్ రెడ్డి కూడా అదే పంథాను కొనసాగిస్తున్నారన్నారు. అతిపెద్ద ఉదాహరణ ఫోన్ ట్యాపింగ్ కేసు అని స్పష్టం చేశారు. హైదరాబాద్ లోని బీజేపీ కార్యాలయంలో బండి సంజయ్ మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా కీలక వ్యాఖ్యలుచేశారు. ఓ మంత్రితో చీకటి ఒప్పందం వ్యవస్థను భ్రష్టు పట్టించిన, వ్యక్తిగత స్వేచ్ఛపై దాడి చేసిన ఫోన్ ట్యాపింగ్ కేసును నీరుగార్చేందుకు యత్నిస్తున్నారని గతంలో డ్రగ్స్, మియాపూర్ భూములు, టీఎస్పీఎస్సీ

## వరంగల్ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థిపై మాటల యుద్ధం






వరంగల్ రాజకీయాల్లో ముగ్గురి మధ్య మాటల యుద్ధం నడుస్తుంది. ఇద్దరు రాజకీయ పార్టీ నేతలు కాగా మరొకరు ఉద్యమ నాయకుడు. ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ, బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య కలిసి సీనియర్ నాయకుడు కడియం శ్రీహరి ఆయన కూతురు కడియం కావ్యను టార్గెట్ చేశారు. పార్లమెంటు ఎన్నికల వేళ కడియం శ్రీహరిని రాజకీయంగా దెబ్బకొట్టడానికి తండ్రి రిజర్వేషన్, కూతురు వివాహంపై మంద కృష్ణ మాదిగ, తాటికొండ రాజయ్య ఆరోపణలు చేస్తున్నారు. కావ్య వరంగల్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థిగా బరిలో ఉంది. వీరి ఆరోపణలు కావ్య ఓటమికి కారణమవుతాయా.. కడియం శ్రీహరి రాజకీయ భవిష్యత్తును పెద్ద దెబ్బ కొడతాయా తెలుసుకుందాం.

వివరాలు 2 లో..

- తండ్రి రిజర్వేషన్, కూతురు వివాహంపై ఆరోపణలు
- కడియం శ్రీహరి కూతురు కులంపై జరుగుతున్న రాజకీయ రచ్చ
- కావ్య గెలుపోటములపై ప్రభావం చూపేనా..?

**తాటికొండ రాజయ్య, మంద కృష్ణ "కడియం కావ్య" టార్గెట్**

## బీఆర్ఎస్ ఎమ్మెల్యేలకు హైకోర్టు నోటీసులు

### అఫిడవిట్ లో తప్పుడు సమాచారం ఇచ్చారని వజ్రేష్ పిర్యాదు



తెలంగాణ బ్యూరో, మే 02 (తీన్మార్ న్యూస్): బిఆర్ఎస్ పార్టీకి ఏమాత్రం కలిసిరావడం లేదు. అధినేత కేసీఆర్ కు మాత్రమే కాదు ఆ పార్టీలోని ఎమ్మెల్యేలకు కూడా వరుస షాకులు ఎదరవుతున్నాయి. అసెంబ్లీ ఎన్నికల్లో బిఆర్ఎస్ తరుపున గెలిచిన మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డి, అలాగే జనగాం ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డిలకు హైకోర్టు నోటీసులు జారీ చేసింది. వీరిద్దరూ అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసినప్పుడు అఫిడవిట్ లో తప్పుడు సమాచారం

మిగతా 2 లో

## కేసీఆర్ కు వస్తున్న ఆదరణ ఓర్వలేకే ప్రచార నిషేధం అయ్యింది

కాంగ్రెస్, బీజేపీలపై ఎన్ని ఫిర్యాదులు చేసినా ఈసీ పట్టించుకోవడంలేదు

**బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరోపణలు**



హైదరాబాద్, మే 02 (తీన్మార్ న్యూస్): ప్రజల్లో కేసీఆర్ కు వస్తున్న ఆదరణ చూసి ఓర్వలేక ఆయన ప్రచారంపై నిషేధం విధించేలా చేశారని ఆరోపించారు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్. కాంగ్రెస్, బీజేపీ నేతలపై తాము ఎన్ని ఫిర్యాదులు చేసినా ఎన్నికల కమిషన్ పట్టించుకోలేదన్నారు. ఓయూ

మిగతా 2 లో

## ఎమ్మెల్సీ కవిత బెయిల్ పిటిషన్‌పై ఈ నెల 6న తీర్పు

### రౌస్ అవెన్యూ కోర్టు ప్రత్యేక కోర్టు న్యాయమూర్తి కావేరి బవేజా



**లిక్కర్ స్కాం కేసులో అరెస్టయి తీహార్ జైలులో ఉన్న బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత బెయిల్ పిటిషన్ పై ఈ నెల 6న తీర్పు వెలువరించనున్నట్టు రౌస్ అవెన్యూ కోర్టు ప్రత్యేక కోర్టు న్యాయమూర్తి కావేరి బవేజా తెలిపారు. ఇవాళ్టికి తీర్పు రిజర్వ్ చేసిన కోర్టు మే 6వ తేదీన సీబీఐ, ఈడీ రెండు కోసుల్లో బెయిల్ పిటిషన్లపై తీర్పను వెలువరించనున్నట్టు ప్రకటించింది.**

న్యూ ఢిల్లీ, మే 02 (తీన్మార్ న్యూస్): ఢిల్లీ లిక్కర్ స్కాం సీబీఐ కేసులో కవిత బెయిల్ పిటిషన్ పై ఇవ్వాళ తీర్పు వెలువరించనున్న ట్రయల్ కోర్టు. ఎమ్మెల్సీ కవిత సీబీఐ కేసులో బెయిల్ మంజూరు చేయాలని పిటిషన్ దాఖలు చేసిన విషయం తెలిసిందే అయితే కవిత వేసిన బెయిల్ పిటిషన్‌పై ఏప్రిల్ 22న కోర్టులో వాదనలు జరిగాయి. ఈ తీర్పును రౌస్ అవెన్యూ కోర్టు ఇవాళ్టికి రిజర్వ్ చేసింది. ఢిల్లీ లిక్కర్ స్కాం కేసులో కవితను ఈడీ మార్చి 15న అదుపులోకి తీసుకోగా, సీబీఐ ఏప్రిల్ 11న అరెస్ట్ చేసిన విషయం తెలిసిందే. దీంతో ఆమె రెండు బెయిల్ పిటషన్లు వేశారు. ప్రస్తుతం ఆమె 14 రోజుల

మిగతా 2 లో

## సీఎం రేవంత్ రెడ్డిని అరెస్ట్ చేస్తేనే మంచిది


ముగ్గురు సీఎంలు జైళ్లో ఉన్నట్లు అవుతుంది

**సీపీఐ అగ్రనేత నారాయణ వ్యాఖ్యలు**



ఖమ్మం, మే 02 (తీన్మార్ న్యూస్): తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డిని ఇప్పుడు అరెస్ట్ చేస్తేనే మంచిదని, అప్పుడు ముగ్గురు ముఖ్యమంత్రులు జైళ్లో ఉన్నట్లు అవుతుందని సీపీఐ అగ్రనేత నారాయణ వ్యాఖ్యానించారు. జారండ్ ముఖ్యమంత్రి, ఢిల్లీ ముఖ్యమంత్రి, ఇప్పుడు తెలంగాణ ముఖ్యమంత్రిని

మిగతా 2 లో




## పదో తరగతి సప్లిమెంటరీ పరీక్షల షెడ్యూల్ విడుదల


### జూన్ 3 నుంచి జూన్ 13 వరకు సప్లిమెంటరీ పరీక్షలు

హైదరాబాద్, మే 02 (తీన్మార్ న్యూస్): తెలంగాణ పదో తరగతి అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షల షెడ్యూల్‌ను తెలంగాణ డైరెక్టరేట్ ఆఫ్ గవర్నమెంట్ ఎగ్జామ్స్ విడుదల చేసింది. జూన్ 3 నుంచి జూన్ 13వ తేదీ వరకు తెలంగాణ పదో తరగతి సప్లిమెంటరీ పరీక్షల్ని నిర్వహించనున్నారు. తెలంగాణ పదో తరగతి

మిగతా 2 లో

## గ్రూప్-1 పరీక్షల విధానంపై టీఎస్పీయస్సీ క్లారిటీ

### ఆఫ్‌లైన్ విధానంలోనే పరీక్ష నిర్వహించనున్నట్లు ప్రకటన




హైదరాబాద్, మే 02 (తీన్మార్ న్యూస్): తెలంగాణ రాష్ట్రంలోని వివిధ ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న 563 గ్రూప్-1 సర్వీసు ఉద్యోగాల భర్తీ కోసం ఈ ఏడాది ఫిబ్రవరి నెల 19వ తేదీన నోటిఫికేషన్ వెలువరించిన సంగతి తెలిసిందే. ఫిబ్రవరి 23 నుంచి మార్చి 16 వరకు ఆన్‌లైన్ దరఖాస్తులు

మిగతా 2 లో

## ఎన్నికల కోడ్ ముగియగానే కొత్త పింఛన్లు, రేషన్ కార్డులు అందజేస్తాం

**బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్**



సిరిసిల్ల, మే 02 (తీన్మార్ న్యూస్): ఎన్నికల కోడ్ ముగియగానే ఆమోదించిన కొత్త పింఛన్‌లతో సహా పెంచిన రూ.4 వేల పింఛన్‌ను అందజేస్తామని బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రకటించారు. కొత్త దరఖాస్తుదారులకు లోక్‌సభ ఎన్నికల తర్వాత రేషన్‌కార్డులు అందజేస్తామని

మిగతా 2 లో

## బీజేపీ అధికారంలోకి వస్తే అనేక ఉపద్రవాలు వస్తాయ్



ఎన్నికల్లో బీజేపీని ఓడించడమే ప్రజల ఏకైక లక్ష్యం కావాలి

**టీజేఎస్ రాష్ట్ర అధ్యక్షుడు ప్రొఫెసర్ కోదండరాం**

.. వివరాలు 2లో

తీన్మార్
తెలుగు దినపత్రిక

## ఈవీఎంలపై సుప్రీం తీర్పుతో స్పష్టత

కొన్ని 'ఈవీఎం'ల విషయంలో ఓట్ల ట్యాంపరింగ్ జరుగుతోందని, ఆ ఈవీఎం మెషన్‌లలో ఏ పార్టీ గుర్తు మీట నొక్కినా అధికార పార్టీ గుర్తుకే ఓట్లు పోల్ అవుతున్నాయని సుప్రీంకోర్టు న్యాయవాదులు చాలా కాలం నుండి అనేక ధర్మ సందేహాలను లేవనెత్తారు. ఈవీఎంల పనితీరుపై గందరగోళాన్ని తొలగించేందుకు మరింత స్పష్టత ఇవ్వాలని ఎన్నికల సంఘానికి సుప్రీంకోర్టు సూచించింది. ఈవీఎంలు, వీవీప్యాట్లు, మైక్రోకంట్రోలర్‌కు సంబంధించి ఐదు సందేహాలను ధర్మాసనం లేవనెత్తింది. వీటికి ఎన్నికల కమిషన్ అధికారులు బదులివ్వగా, తీర్పును వాయిదా చేస్తున్నట్టు కోర్టు ప్రకటించింది. ఈవీఎంలలో పోలైన ఓట్లను వీవీప్యాట్ స్లిప్పులను లెక్కించడం ద్వారా సరిపోల్చాలని దాఖలైన పిటిషన్లను బుధవారం జస్టిస్ సంజీవ్ ఖన్నా, జస్టిస్ దీపాంకర్ దత్తా ధర్మాసనం విచారించింది. ఈ పిటిషన్లను ఏప్రిల్ 18న విచారించిన ధర్మాసనం తీర్పును రిజర్వ్ చేసింది. బుధవారం తీర్పు ఇవ్వాల్సి ఉండగా.. ఈవీఎంల పనితీరుపై మరిన్ని సందేహాలు ఉన్నందున ముందుగా స్పష్టత ఇవ్వాలని ఎన్నికల సంఘానికి సూచించింది. ఈవీఎంల పనితీరును ఇప్పటికే ఎన్నికల కమిషన్ అధికారులు కోర్టుకు నివేదించగా.. ఐదు సందేహాలను కోర్టు లేవనెత్తింది. 'మైక్రోకంట్రోలర్ కంట్రోలింగ్ యూనిట్‌లో ఉంటుందా? వీవీప్యాట్‌లో ఉంటుందా? అని ప్రశ్నించింది. మైక్రోకంట్రోలర్ ఒకసారి మాత్రమే ప్రోగ్రామ్ చేసేదేనని నిర్ధారిస్తారా? సింబల్ లోడింగ్ యూనిట్లు ఎన్ని అందుబాటులో ఉన్నాయి? అని ఈసీని అడిగింది. ఈవీఎంలను 30 రోజులు భద్రపరుస్తారా? 45 రోజులా? తదితర సందేహాలపై స్పష్టత ఇవ్వాలని ధర్మాసనం సూచించింది. ఈవీఎంలలో సాంకేతిక అంశాలలో తలెత్తే సమస్యల నివృత్తి కోసం వారు పోరాటం చేస్తూ చివరకు న్యాయం కోసం సుప్రీంకోర్టును ఆశ్రయించారు. అయితే, ఈ పిటిషన్‌పై చాలా కాలం గడిచాక మొన్న సుప్రీంకోర్టు తన తీర్పును వెల్లడించింది. అయితే, ఈ తీర్పులో ప్రజల్లో గల అనేక సందేహాలను, న్యాయవాదులు లేవనెత్తిన అనేక సాంకేతిక అంశాలను సుప్రీంకోర్టు పట్టించుకోకపోవడంతో అనేక ధర్మ సందేహాలు అలాగే మిగిలిపోయాయి. ఇటీవల కేరళలో ఈవీఎంల సామర్థ్యాన్ని నిరూపించడానికి ఒక ప్రయోగం నిర్వహించారు. అందులోనూ ఒక మీట నొక్కితే ఓటు మరొకరికి పడిన సాక్ష్యం వెల్లడైంది. అందుకే ఇలాంటి సాంకేతిక లోపాలను సరిదిద్దడానికి, ఈవీఎంలకు అనుసంధానమై ఉండే వీవీ ప్యాట్ పత్రాలన్నింటిని బేరీజు వేయాలని, లేదా పాత పద్ధతిలో బ్యాలెట్ పత్రాలను వినియోగించాలని, అదీ వీలుకాకపోతే, వీవీ ప్యాట్లలో ఏడు సెకండ్లు మాత్రమే వెలిగే కాంతిని ఎప్పుడూ వెలిగేలా చేయాలని న్యాయవాదులు సుప్రీంకోర్టులో కేసులు వేశారు. అయితే న్యాయవాదుల వాదనలు, ఇతర ప్రజా సంఘాలు చేసిన విజ్ఞప్తులను దేనిని కూడా సుప్రీంకోర్టు న్యాయమూర్తులు సంజీవ్ కన్నా, దీపాంకర్ దత్తతో కూడిన బెంచ్ ఆమోదించలేదు. ఈ కేసులన్నింటినీ సుప్రీంకోర్టు గంపగుత్తగా కొట్టివేసింది. దీంతో ఈ అంశంపై ప్రజల ప్రశ్నలు, ప్రశ్నలుగానే మిగిలిపోయాయి. సుప్రీం బెంచ్ విచారణ సమయంలో, ఆధునిక సాంకేతికత ఆధారంగా తయారైన ఈవీఎంల మీద అనుమానాలు వ్యక్తం చేసే ధోరణి సరైనది కాదు, పైగా ఎన్నికల కమిషన్ కూడా రాజ్యాంగబద్ధమైన వ్యవస్థ కనుక తాము ఆదేశాలు ఇవ్వలేమనడం ఆశ్చర్యం కలిగించింది. సుప్రీంకోర్టే ఈ విషయంలో జోక్యం చేసుకోకపోతే దాని అవకతవకలను ఎవరు నిలువరించ గలరు? ఎన్నికల కమిషన్ తప్పు చేయదని నిర్ధారించడం ఎలా సమర్ధనీయం? కార్యనిర్వాహక వర్గం ప్రభావంతో ఎన్నికల సంఘం నిష్పాక్షికంగా వ్యవహరించనప్పుడు, ఎన్నికల ప్రక్రియ పారదర్శకంగా లేనప్పుడు ఓటర్లు ఎవరికి మొర పెట్టుకోవాలి? ఈవీఎంల పనితీరులో ఓటర్లకు సందేహాలు కలిగినప్పుడు వాటిని పరిష్కరించవలసిన బాధ్యత ఈసీకి లేదా? ఎన్నికల కమిషన్ అంతర్గత విషయాల్లో సమున్నత న్యాయస్థానం జోక్యం చేసుకోలేమంటే ఓటర్లు ఎవరిని ఆశ్రయించాలి? అసలు ఎన్నికల సంఘం విధుల్లో జోక్యం చేసుకొనే అధికారం సుప్రీంకోర్టుకు లేదని న్యాయమూర్తులు నిర్ధారణకు వచ్చినప్పుడు కేసు ప్రాథమిక దశలోనే న్యాయవాదుల పిటిషన్లను తిరస్కరించకుండా ఇంతకాలం ఎందుకు వాదనలు, ప్రతివాదనలు జరిపారు? ఇది విలువైన కోర్టు సమయం వృధా చేయటమేగా? పోనీ, వీవీపాట్ల నుండి వెలువడే చిన్న ఓటర్ స్లిప్పులను ఓటరు చేతికి ఇస్తే అతడు చూసుకొని ఒక డబ్బాలో వేసే అవకాశం కల్పించాలన్న సూచనలను కూడా న్యాయమూర్తులు అంగీకరించలేదు. వాటిని లెక్కించడం మొదలుపెడితే దానికి వారం రోజుల సమయం పడుతుంది కనుక దాన్ని సైతం సుప్రీంకోర్టు నిరాకరించింది. ఈవీఎం అనే పరికరం ఒకసారి మాత్రమే ప్రోగ్రాం చేసేది కాదు. దాని ఫలితాలను సాంకేతికంగా తారుమారు చేసే వీలు ఉందని, ఇది కేరళలలో రుజువైందని, ప్రసిద్ధ న్యాయవాది ప్రశాంత్ భూషణ్ చేసిన వాదనలను కూడా సరైన కారణాలు చెప్పుకుండానే సుప్రీంకోర్టు నిరాకరించింది. కావాలంటే సుప్రీంకోర్టు న్యాయమూర్తుల సమక్షంలో ఈవీఎం పనితీరును, ట్యాంపరింగ్ అవకాశాలను సాంకేతిక నిపుణుల ముందు, జర్నలిస్టుల ముందు పరీక్షకు ఆదేశాలు ఇవ్వొచ్చు కదా! కానీ, కోర్టు అలా చేయలేదు. ఈవీఎంలలోని లోపాలను లేవనెత్తడం అంటే... ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వ్యతిరేకించడమేనని ఎన్నికల సంఘం వాదనతో సుప్రీంకోర్టు ఏకీభవించింది. మనుషుల ప్రమేయం లేని యంత్రాలు కచ్చితంగా ఫలితాలు అందిస్తాయని న్యాయమూర్తులు... ఈవీఎంలను సాంకేతికంగా సాఫ్ట్‌వేర్ సహాయంతో మార్పులు చేయవచ్చునన్న వాదనను కోర్టు అంగీకరించకపోవడం, మనిషి తయారు చేసిన పరికరాన్ని ఆ మనుషులే మార్చవచ్చునన్న తర్కాన్ని కోర్టు ఎందుకు పట్టించుకోలేదో తెలియదు. అయితే, ఈ తీర్పులో సుప్రీంకోర్టు ఎన్నికల కమిషన్ కు రెండు బాధ్యతలను అప్పగించింది. ఈవీఎంలలోకి పార్టీ చిహ్నాలను చేర్చిన తర్వాత ఆ చిహ్నాలను చేసిన విభాగాన్ని సీలు చేసి, 45 రోజుల దాకా భద్రంగా ఉంచాలని, అలాగే ఓటింగ్‌కు వినియోగించిన పరికరాలలోని సాఫ్ట్ వేర్ ను ఫలితాలు వెల్లడి అయిన తర్వాత వాటిని తయారు చేసిన ఇంజనీర్లు పరిశీలించి నిగ్గు తేల్చాలని కూడా ఆదేశించింది. అయితే, ఈ రెండు ఆదేశాలు అనుమానాలను తగ్గించడానికి ఉపయోగపడతాయే గానీ, ఆ అనుమానాలను సంపూర్ణంగా నివృత్తి చేయలేవు. ఇక మిగిలిందల్లా ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించడానికి అప్రమత్తమై మెలగవలసిన బాధ్యత ఓటర్లదే.

# జూటా మాటలతో రోజుకో పూట గడుపుతున్న బిజెపి

- గతంలో ఎంపీగా గెలిచి హోదాలను ఆస్తులను పెంచుకుండ్రు
- బిజెపిని ఉద్యోగాలు అభివృద్ధి అడిగితే రాముని అక్షింతలు చేతిలో పెట్టిండ్రు
- భారీ మెజార్టీతో ఎంపీగా వంశీ చంద్ రెడ్డిని దీవించి ఆశీర్వదించండి
- అబద్దాలకు కేరాఫ్ అడ్రస్ గా బిజెపి
- వంశీ చంద్ రెడ్డి మద్దతుగా జోరుగా చేరికలు
- పాలమూరు ఎంపీ గెలుపుతో సీఎంకు బలం
- ఇల్లు లేని పేదలకు ఇందిరమ్మ ఇల్లు హామీ
- మోడీ పదేళ్ళ లో కులాల కొట్లాటలు
- ప్రజలను తప్పుదోవ పట్టిస్తు దేవుళ్ల పేరుతో బీజేపీ రాజకీయాలు
- రూ.500 ఉన్న గ్యాస్ సిలిండర్ ను 12 వందలు,50 రూపాయలు ఉన్న పెట్రోల్ 110 చేసిన ఘనత మోడీ దక్కింది
- పార్లమెంట్ ఎన్నికల్లో 14 స్థానాల్లో కాంగ్రెస్ విజయం
- దేవరకద్ర ఎమ్మెల్యే జి.మధుసూదన్ రెడ్డి





దేవరకద్ర ప్రతినిధి, మే 02(తీన్మార్ న్యూస్): బిజెపి గత 10ఏళ్ల నుండి జూట అబద్దాల మాటలతో పూట గడుపుతున్న పార్టీ బిజెపి పదేళ్ళ లో కులాల కొట్లాటలు తెచ్చాడని ఉద్యోగాలు, అభివృద్ధి అడిగితే రాముని అక్షింతలు పంపించడం చేశారని దేవరకద్ర ఎమ్మెల్యే జి.మధుసూదన్ రెడ్డి కోరారు. వనపర్తి జిల్లా దేవరకద్ర నియోజకవర్గం మదనాపురం మండలం లోని అజ్జకొల్లు, తీర్మాలయాపల్లి, రామన్ పాడ్, నెల్విడీ, నర్సింగపురం, కొన్నూర్ మండల అధ్యక్షుడు గజ్జల



నాగన్న ఆధ్వర్యంలో వివిధ గ్రామాలలో ఎంపీ ఎన్నికల భాగంగా దేవరకద్ర ఎమ్మెల్యే జి.మధుసూదన్ రెడ్డి ప్రచారం నిర్వహించారు. గ్రామాల్లో విస్తృతంగా పర్యటించిన ఎమ్మెల్యే జియంఆర్, ఎండను సైతం లెక్కచేయకుండా పెద్ద ఎత్తున స్వాగతం పలికిన గ్రామ ప్రజలు అడుగడుగునా గ్రామస్తులను, మహిళలను పలకరిస్తూ చేతి గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యే జియంఆర్ ను గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గతంలో ఎంతో మంది ఉమ్మడి జిల్లా పాలమూరు నుంచి ఎంపీగా గెలిచి వాళ్ళ హోదాను, ఆస్తులను పెంచుకోవడానికి, వారి కుటుంబ, బంధువర్గ సభ్యులకు పనులు, కాంట్రాక్టులకై పనిచేశారే తప్ప, విద్య, ఉద్యోగం, ఉపాధి, సంక్షేమం, అభివృద్ధి, నిరుద్యోగ సమస్య లాంటి వాటిపై దృష్టి పెట్టిన పాపాన పోలేదని విమర్శించారు. పాలమూరు కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి చల్లా వంశీచంద్ రెడ్డి విద్యావంతుడు, సమస్యలు పట్ల అవగాహన కలిగి, పరిష్కార దిశగా ఆలోచించే వ్యక్తిగా ఆయన సమర్థుడని, ఎంపీగా గెలిపిస్తే కేంద్రం నుంచి జిల్లాకు ఎన్నో పరిశ్రమలు తీసుకురాగల సత్తా ఉన్న నాయకుడని అన్నారు. దేవుళ్ల పేరుతో బీజేపీ రాజకీయాలు చేస్తూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని, దీన్ని ప్రజలు గమనించి తగిన బుద్ధి చెప్పాలని, ఎంపీగా గెలిపించుకునే అవసరం మనందరికీ ఎంతో ఉందని, చల్లా వంశీచంద్ రెడ్డి ని భారీ మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. గతంలో ఎంపీలుగా ఉన్నవారు అభివృద్ధి జరగక, ఎక్కడి సమస్యలు అక్కడే తిష్ట వేసుకుని కూర్చున్నాయని, ఎంపీ గెలిచాక తాగు సాగు నీరు ప్రతి ఒక్కరికీ అందేలా అన్ని రంగాల్లో అభివృద్ధే ధ్యేయంగా పని చేస్తాడని హామీ ఇచ్చారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో రాష్ట్రంలో 14 స్థానాల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించ బోతుందని, అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలను తప్పక అమలు పరుస్తామని అన్నారు. కార్యకర్తలే పార్టీకి పునాదిరాళ్లని, వారు కష్టపడి పని చేస్తేనే అనుకున్న లక్ష్యాన్ని చేరుకుంటామనిఎమ్మెల్సీ, పార్లమెంటు ఎన్నికల్లో కష్టపడి పనిచేసిన వారికి తగిన గుర్తింపు ఉంటుందని భరోసానిచ్చారు. పెద్ద నోట్ల రద్దు చేసి నల్లధనాన్ని వెలికి తీస్తామన్న మోడీ పేద ప్రజలను రోడ్ల పాలు చేసి ఆదాని, అంబానీ లా జేబులు నింపారని అన్నారు. అబద్దాలకు కేరాఫ్ అడ్రస్ గా బిజెపి నిలిచిందని, అభివృద్ధికి కేరాఫ్ అడ్రస్ గా కాంగ్రెస్ నిలిచిందని తెలిపారు. పేదవాళ్ల పొట్ట కొట్టి, పెద్దల జేబులు నింపడమే లక్ష్యంగా కేంద్రంలోని మోడీ ప్రభుత్వం పనిచేస్తుందని అన్నారు. జన్ ధన్ ఖాతాలో 15 లక్షలు వేస్తానన్న మోడీ మాటలు ఏమయ్యాయని ప్రశ్నించారు. రూ. 500 ఉన్న గ్యాస్ సిలిండర్ ను 12 వందలు, 50 రూపాయలు ఉన్న పెట్రోల్ 110 చేసిన ఘనత మోడీ సర్కార్ కి దక్కిందని ఆరోపించారు. నల్లధనం తీసుకువస్తా, ప్రతి అకౌంట్ లో పదిహేను లక్షల రూపాయల వేస్తా అన్న మోడీ దాని మాట కూడా ఎత్తడం లేదని విమర్శించారు. బీఆర్ఎస్ గల్లీలో కూడా కనిపించదని దానికి ఓటు వేయడం దండుగా అన్నారు. గడిచిన పదేళ్లలో బీజేపీ హయాంలో పెద్దఎత్తున అప్పులు చేశారన్నారు. కులం, మతం, దేవుడి పేరుతో బీజేపీ నేతలు రాజకీయం చేస్తున్నారని, ఇలాంటి రాజకీయాలను తెలంగాణ ప్రజలు తిప్పికొట్టాలన్నారు. రూ.వేల కోట్ల దేశ సంపద కొల్ల గొట్టిన ఆర్థిక నేరస్తుల బకాయిలు మాఫీ చేస్తూ దొంగలకు సదులు కడుతున్నదని విమర్శించారు. ఇవన్నీ ప్రజలు గ్రహించాలని, ఏ పార్టీ తెలంగాణ ను అభివృద్ధి చేసిందో వాస్తవాలు తెలుసు కోవాలని ఆయన కోరారు. కేంద్రం నల్ల చట్టాలు తీసుకొచ్చి 750 మంది రైతుల ఉసురు తీసుకుందన్నారు. ఈడీ ,ఐటీ , సీబీఐ వ్యవస్థ లను వాడుకుంటూ తీవ్ర ఇబ్బందూలకు గురిచేస్తున్నదన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామాల ప్రజలు, పెద్ద ఎత్తున పాల్గొన్నారు.




# పదోతరగతి ఉత్తమ ఫలితాలు విద్యార్థులకు సన్మానం

## - లయన్స్ క్లబ్ నేరేడుచర్ల



నేరేడుచర్ల, మే 02(తీన్మార్ న్యూస్): నేరేడుచర్ల మండల పరిధి జడ్పీ హైస్కూల్ల నందు పదవ తరగతి ఫలితాలలో ఉత్తమ ప్రతిభ కనబరిచి మండల స్థాయి ప్రథమ , ద్వితీయ స్థానాలు సాధించిన విద్యార్థిని విద్యార్థులు పాఠశాల స్థాయి ప్రథమ ద్వితీయ స్థానాలు సాధించిన విద్యార్థిని విద్యార్థులకు నేరేడుచర్ల లయన్స్ క్లబ్ క్లబ్ సభ్యులు దాతల సహకారంతో నగదు ప్రోత్సాహకాలు అందించి ఘనంగా సత్కరించింది మెరుగైన ఉత్తీర్ణత సాధించిన పాఠశాలలకు శుభాకాంక్షలు అందించి విద్యార్థిని విద్యార్థులు 9.7 జిపి ఉదయశ్రీ (పెంచికల్ దిన్న), స్వప్న (దిర్శించర్ల) 9.2 కావ్య (దిర్శించర్ల), జస్వంత్ (పెంచికల్ దిన), హారిక హిందూ సోమవరం) 9.0 అనిత (నేరేడుచర్ల), వర్ష (దాచారం), 8.7 ఎస్.కె సైదాబీ (నేరేడుచర్ల), భరత్ (మేడారం), 8.3 శివ కుమార్ వైష్ణవి చింతకుంట్ల), త్రివేణి (మేడారం) మహేశ్వరి (దాచారం), ఆనంద్ (చింతకుంట్ల) లను ఘనంగా సత్కరించారు. కార్యక్రమానికి దాతలుగా కొణతం సత్యనారాయణ రెడ్డి రూ.3000/-, క్లబ్ డిస్ట్రిక్ట్ చైర్పర్సన్ బట్టు మధు రూ.3000/-, ఉపాధ్యక్షుడు రాచకొండ శ్రీనివాసరావు రూ.3000/-, గుండా సత్యనారాయణ శాలువాలు బండవత్ సైదులు నాయక్, కుక్కడప్పు సైదులు, తోట శ్రీనివాస్ రూ.2000/-, చొప్పున రాచకొండ అంజయ్య ఎడవల్లి కృష్ణయ్య, జానయ్య, ఒక వెయ్యి చొప్పున మిగతా క్లబ్ ద్వారా సమీకరించి మొత్తం రూ.30,000/- వెచ్చించి ఇట్టి కార్యక్రమం నిర్వహించారు. క్లబ్ డిస్ట్రిక్ట్ చైర్ పర్సన్ నేరేడుచర్ల హైస్కూల్ ప్రధాన ఉపాధ్యాయులు బట్టు మధు ముఖ్య వక్తగా మాట్లాడుతూ ఉత్తమ ఫలితాల సాధనలో ప్రభుత్వ పాఠశాలలు ముందంజలో ఉన్నాయని, ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ఫలితాలు సాధిస్తున్నాయని, ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థిని విద్యార్థులు ముందు భవిష్యత్తులో చదువుల్లో రాణిస్తూ ఉన్నత స్థానాల్లో నిలవాలని కోరారు. క్లబ్ అధ్యక్షుడు చల్లా ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ క్లబ్ సభ్యులు దాతల సహకారంతో చదువుల్లో రాణించే విద్యార్థులకు మరిన్ని ప్రోత్సాహకాలు క్లబ్ ద్వారా అందిస్తామని పేద విద్యార్థుల చదువులకు దాతల సహకారం తప్పనిసరిగా ఉంటుందన్నారు. సీనియర్ క్లబ్ సభ్యులు దాత కొణతం సత్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ మెరుగైన ఫలితాల సాధనలో ప్రభుత్వ పాఠశాలలు ముందంజలో ఉండడం అభినందనీయమన్నారు చదువులకు పేదరికం అడ్డుకాకూడదు అని లయన్స్ క్లబ్ అనేక సేవా కార్యక్రమాలు పాఠశాలలో నిర్వహిస్తుందని వారి సేవలు వెలకట్టలేనివని, దాతల సహకారం సద్వినియోగం చేసుకుని విద్యార్థులు ప్రతిభతో భవిష్యత్తు లక్ష్యాలు చేరుకొని వారి కుటుంబాలకు బాసటగా నిలవాలని కోరారు. కార్యక్రమంలో క్లబ్ ఉపాధ్యక్షులు రాచకొండ శ్రీనివాసరావు, కర్రీ సూర్యనారాయణ రెడ్డి, గుండా సత్యనారాయణ, కార్యదర్శి జిలకర రామస్వామి, పూర్వ అధ్యక్షులు సుంకరి క్రాంతి కుమార్, కందిబండ శ్రీనివాస రావు, సభ్యులు ఎం సైదులు, ఎస్.కె యూసఫ్, చిత్రం విశ్వనాథ్, ఉపాధ్యాయులు రాఘవరెడ్డి, రషీద్ ఖాన్, వి శ్రీనివాసరావు, బాలు, తదితరులు పాల్గొన్నారు.

# అల్వాల గ్రామ కాంగ్రెస్ నాయకుడు తండ్రి మరణం



వనపర్తి ప్రతినిధి, మే 02(తీన్మార్ న్యూస్): పెద్దమందడి మండలం అల్వల గ్రామ కాంగ్రెస్ నాయకుడు సుదర్శన్ రెడ్డి తండ్రి చిన్న గౌని లక్ష్మారెడ్డి (84) బుధవారం రాత్రి ఎనిమిది గంటలకు అనారోగ్యంతో ఇంటి దగ్గరే స్వర్గస్తులు అయ్యారు. ఇంటి పెద్ద ఆకస్మికంగా చనిపోవడంతో సుదర్శన్ రెడ్డి కుటుంబ సభ్యులు కన్నీటితో కుమిలిపోయారు. ఈరోజు మధ్యాహ్నం 2 గంటలకు అంతక్రియా ఏర్పాట్లు జరుగుతాయని తెలియచేశారు. చిన్న గౌని లక్ష్మారెడ్డి ఆత్మకు శాంతి చేకూరాలని కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు అల్వాల గ్రామం ప్రజలు కోరుకున్నారు.

# పెద్దమందడిలో ఉపాధి హామీ కూలీలకు మహిళలకు గాయాలు

వనపర్తి ప్రతినిధి, మే 02(తీన్మార్ న్యూస్): పెద్దమందడి మండల కేంద్రంలోని మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం పనుల్లో భాగంగా గురువారం ఉపది హమి కూలీలలో నలుగురు మహిళలకు గాయాలు అయినట్లు ఎంపీడీవో సద్గుణ తెలిపారు. పెద్దమందడి చెరువులో రైతులకు వండ్రు మట్టి( పారపని) చేస్తుండగా వండు చేతులపై పడటం తో నలుగురి మహిళలకు తీవ్ర గాయాలైనట్లు ఎంపీడీవో సద్గుణ తెలిపారు. గాయాలైన మహిళలకు ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యం నిర్వహించినట్లు వారు తెలిపారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ ప్రభుత్వం నుండి గాయాలైన మహిళ కూలీలకు ఆదుకుంటామని అన్నారు.

# చల్లా వంశీ చందర్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలి

## - మక్తల్ శాసనసభ్యులు వాకిటి శ్రీహరి

ఆత్మకూర్, మే 02(తీన్మార్ న్యూస్): వనపర్తి జిల్లా, ఆత్మకూరు మండలం, మూలమల్ల గ్రామంలో పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా మహబూబ్నగర్ కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థి చల్లా వంశీచందర్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని రెయిన్బాగలు కష్టపడుతూ చల్లా వంశీచందర్ రెడ్డి గెలుపు కృషి కోసం జోరుగా ప్రచారం చేపట్టిన మక్తల్ నియోజకవర్గ శాసనసభ్యులు వాకిటి శ్రీహరి ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మే 13న జరగబోయే పార్లమెంట్ ఎన్నికల భాగంగా మహబూబ్నగర్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చల్లా వంశీ చందర్ రెడ్డి హస్తము గుర్తుకు ఓటేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం గడిచిన మూడు నెలల్లో ఎన్నో అభివృద్ధి సంక్షేమ పథకాలు చేపట్టిందని తెలియజేశారు. అనంతరం గ్రామంలోని సమస్యలను గ్రామ ప్రజల ద్వారా అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఎమ్మెల్యే సానుకూలంగా స్పందిస్తూ ఎలక్షన్స్ ముగిసిన వెంటనే గ్రామంలోని సమస్యలు పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఇట్టి కార్యక్రమంలో టిపిసిసి అధికార ప్రతినిధి కల్లుగీత డిపార్ట్మెంట్ చైర్మన్ కేశం నాగరాజ్ గౌడ్, మండల అధ్యక్షులు పరమేష్, పట్టణ అధ్యక్షులు నల్గొండ శ్రీనివాసులు, ఆత్మకూరు మండలం కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షులు రహమతుల, గ్రామ అధ్యక్షులు పి.రాజశేఖర్ రెడ్డి, యూత్ ప్రెసిడెంట్ ఏ సుధాకర్, గ్రామ పెద్దలు కాంగ్రెస్ పార్టీ నాయకులు సైక సహదేవ్, ఎంపిటిసి లక్ష్మన్న, ప్రతాప్ రెడ్డి, యుగేందర్ రెడ్డి, యువ నాయకులు సైకిల్ షాప్ శేఖర్, రాజు, ఆశన్న, వినోద్, రాహుల్, తదితరులు పాల్గొన్నారు.



# ఎర్రవల్లి సభను విజయవంతం చేద్దాం

## - కాంగ్రెస్ నాయకులు బి.రాంచంద్రారెడ్డి



పెబ్బేరు, మే 02(తీన్మార్ న్యూస్): పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఈ నెల ఐదో తేదీన ఆదివారం ఎర్రవల్లి మండల కేంద్రంలో నిర్వహించే భారీ బహిరంగ సభకు ఏఐసీసీ అగ్రనేత రాహుల్ రాహుల్ గాంధీ, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి హాజరవుతారని పెబ్బేరు మండల కాంగ్రెస్ నాయకులు బి రాంచంద్రారెడ్డి తెలిపారు. గురువారం ఆయన ఒక ప్రకటనలో మాట్లాడారు రాహుల్ గాంధీ, రేవంత్ రెడ్డి సభను విజయవంతం చేయాలని కోరారు. పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా వనపర్తి నియోజకవర్గం పెబ్బేరు మండలం నుంచి అధిక మెజారిటీ ఇవ్వాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక ప్రజాపాలనలో భాగంగా చేపట్టిన ఆరు గ్యారెంటీలతో అన్ని వర్గాల ప్రజలకు మేలు జరుగుతుందన్నారు.

# కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్న జంగమయ్యపల్లి మాజీ సర్పంచ్ సతీష్

వనపర్తి ప్రతినిధి, మే 02(తీన్మార్ న్యూస్): పెద్దమందడి మండలం, జంగమయ్యపల్లి గ్రామ ప్రస్తుత మాజీ సర్పంచ్ సతీష్ కుమార్ గురువారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. గురువారం వనపర్తిలో చేపట్టిన చేరికల కార్యక్రమంలో ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి సమక్షంలో మాజీ సర్పంచ్ సతీష్ తోపాటు గ్రామానికి చెందిన శరత్ కుమార్ యాదగిరి సాగర్ లకు కాంగ్రెస్ పార్టీ కండువాలను కప్పి ఎమ్మెల్యే సాధనంగా పార్టీలోకి ఆహ్వానించారు. అదేవిధంగా ఖిల్లా ఘనపురం బీఎస్పీ మండలాధ్యక్షుడు ఎం.రమేష్ సైతం ఖిల్లా ఘనపురం సింగిల్ విండో డైరెక్టర్ మండల నాయకులు సాయి చరణ్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈయనకు గౌరవ ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి కాంగ్రెస్ పార్టీ కండువాను కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి రమేష్ గౌడ్, జంగమయ్యపల్లి గ్రామ నాయకులు



బాలరాజ్ చంద్రు, యాదగిరి ఇలేందర్, మల్లేష్, రాములు, శ్రీశైలం, అంజి, తదితరులు పాల్గొన్నారు.

# దొడగుంటపల్లిలో ఇంటింటి ప్రచారం చేసిన బిజెపి నేతలు

**– కాంగ్రెస్ కు ఓటు వేసి మోసపోవద్దు**

**– వనపర్తి జిల్లా బిజెపి నేత కొత్త కాపు శివారెడ్డి**

వనపర్తి ప్రతినిధి, మే 02(తీన్మార్ న్యూస్): పెద్దమందడి మండల పరిధిలోని దొడగుంటపల్లి గ్రామంలో గురువారం బిజెపి పార్టీ ఆధ్వర్యంలో నాగర్ కర్నూల్ పార్లమెంట్, ఎన్నికల్లో భాగంగా బిజెపి అభ్యర్థి పోతుగంటి భరత్ ప్రసాద్ కు మద్దతుగా వనపర్తి బిజెపి నాయకులు, కొత్త కాపు శివారెడ్డి ఆధ్వర్యంలో జోరుగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ మాటలు నమ్మి ఓటు వేయొద్దని గత ఎన్నికలలో ఆరు గ్యారెంటీలు అమలు చేస్తామని ఓటు వేయించుకొని ప్రజలకు మోసం చేసిన కాంగ్రెస్ కు మళ్ళీ ఓటు వేయొద్దని జిల్లా బిజెపి నాయకులు కొత్త కాపు శివారెడ్డి అన్నారు.కేంద్రంలో మోడీ ప్రభుత్వం ఉంటే దేశ భద్రత ఉంటుందని,



గ్రామీణ ప్రాంతాల్లోని ఉచిత రేషన్ బియ్యం ఇవ్వడం జరుగుతుంది అన్నారు. నాగర్ కర్నూల్ పార్లమెంటు అభ్యర్థి పోతుగంటి భరత్ ప్రసాద్ కు కమలం గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వెంకటేష్ యాదవ్, కొమ్ములారెడ్డి నర్స గోవిందు, భాస్కర్, అనంత చారి, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ బిజెపి లకు ఓటేస్తే మూసీలో వేసినట్టే

**– బిఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి క్యామ మల్లేష్**

రాజపేట, మే 02(తీన్మార్ న్యూస్): రానున్న పార్లమెంట్ ఎన్నికలలో కాంగ్రెస్ బిజెపిలకు ఓటేస్తే మూసీ నదులు వేసినట్టుగా భువనగిరి పార్లమెంటు టిఆర్ఎస్ అభ్యర్థి క్యామ మల్లేష్ పేర్కొన్నారు. గురువారం రాజపేట మండలంలోని రాజపేట, పాముకుంట, బొందు గుల, చల్లూరు ల లో జరిగిన ఎంపీటీసీ క్లస్టర్ పరిధిలో జరిగిన సమావేశంలో పాల్గొని ప్రసంగించారు. అమలు గాని హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రజలను నట్టేట ముంచిందని తెలిపారు. అంగట్లో సరుకులు కొన్నట్టు బిఆర్ఎస్ నాయకులను కొంటున్నారని ఎద్దేవ చేశారు. ప్రజా సమస్యలను గాలికో వదిలేసిందని తెలిపారు. త్రేతా యుగంలో పుట్టిన శ్రీరామచంద్రుడిని ప్రజలు యుగాల నుంచి పూజిస్తుంటే, బిజెపి మేమే రామభక్తులు అన్నట్టు మతతత్వ రంగు పూసుకొని ప్రజలకు మాయమాటలు చెప్పి ఓట్లు అడుగుతుందని ఇలాంటి పార్టీని తరిమికొట్టాలని పిలుపునిచ్చారు. ఆరు గ్యారెంటీలను ఇంకా ఆరు సంవత్సరాల అయినా కాంగ్రెస్ అమలు చేయదని తెలిపారు. రైతుబంధు ఇవ్వక రైతు భరోసా ఇవ్వక రైతులు తిప్పలు పడుతున్నారని రైతుల నోట్లో మట్టి కొడుతున్నారని తెలిపారు. ఆలేరు మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పాలన రజాకారుల పాలన మించిపోయిందని పేర్కొన్నారు. మే 13న



జరిగే ఎన్నికలలో పార్టీ అభ్యర్థి నా ఫ్యామిలీ వేషను రెండో నెంబరు కారు గుర్తుపైన ఓటు వేసి లక్ష మెజార్టీతో గెలిపించాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ప్రతి ఒక్కరు మల్లేష్ గా అవతారం ఎత్తి సైనికుల్లా పనిచేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి జడ్పీ చైర్మన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి, ఆలేరు మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్యగౌడ్, సుధాగాని హరి శంకర్ గౌడ్, తోట్ల స్వామి యాదవ్, కల్లూరి రామచంద్రారెడ్డి, ఎంపీపీ కోపగాని బాలమణి యాదగిరి గౌడ్,మండల పార్టీ అధ్యక్షులు గొల్లపల్లి రాంరెడ్డి, మహిళా అధ్యక్షురాలు ఎడ్ల బాలలక్ష్మి, కాకర్ల ఉపేందర్, చింతలపూరి వెంకట్రాంరెడ్డి, సంధిలా భాస్కర్ గౌడ్, గుంటి మధుసూదన్ రెడ్డి, మరల నాగరాజు,రేగు సిద్ధులు, వీరేశం, సత్యనారాయణ, జస్వంత్, భగత్ సింగ్, తదితరులు పాల్గొన్నారు.

# పదవ తరగతి ఫలితాలు ఆందోళన కల్గిస్తున్నాయి

**– బాలల హక్కుల పరిరక్షణ వేదిక జిల్లా నాయకులు కొడారి వెంకటేష్**

భువనగిరి జిల్లా ప్రతినిధి, మే 02(తీన్మార్ న్యూస్): తెలంగాణ వ్యాప్తంగా ఇటీవల విడుదలైన పదవ తరగతి ఫలితాల్లో యాదాద్రి భువనగిరి జిల్లా, 25 వ స్థానానికి పరిమితం కావడం చాలా ఆందోళన కలిగించే అంశమని బాలల హక్కుల పరిరక్షణ వేదిక జిల్లా నాయకులు కొడారి వెంకటేష్ అన్నారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడారు. తెలంగాణ వ్యాప్తంగా వెలువడిన పదవ తరగతి ఫలితాల్లో ఉమ్మడి నల్లగొండ జిల్లా లోని సూర్యాపేట 06 వ స్థానంలో, నల్లగొండ 09 వ స్థానంలో ఉండగా, యాదాద్రి భువనగిరి జిల్లా 25 వ స్థానంలో ఉండడం తల్లిదండ్రులను, బాలల హక్కుల సంఘం నాయకులను బాధించే అంశమని ఆయన అన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా లో మొత్తం 9,108 మంది విద్యార్థులు పదవ తరగతి పరీక్షలు రాయగా 8,237 మంది విజయం సాధించారని, 871మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించలేకపోయారని ఆయన అన్నారు. కేవలం 39 ప్రభుత్వ పాఠశాలల్లో మాత్రమే వంద శాతం ఉత్తీర్ణత రావడం చాలా విచారకరమని ఆయన అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఉత్తీర్ణత శాతం పెరుగుటకు, మార్కుల శాతం ను పెంచుటలో ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యాశాఖ అధికారులు విఫలమయ్యారని ఆయన అన్నారు. తుర్కపల్లి మండలం గందమల్ల ప్రభుత్వ పాఠశాలలో 14 మంది విద్యార్థులు పదవతరగతి పరీక్షలు రాయగా కేవలం ఇద్దరు మాత్రమే ఉత్తీర్ణత సాధించడం చాలా బాధాకరమైన విషయమని ఆయన అన్నారు. ప్రైవేటు పాఠశాలలకు ధీటుగా విద్యను అందించాలని




ప్రభుత్వం గత సంవత్సరం జులై నెలలో పోచంపల్లి మండలం లోని పోచంపల్లి, జూలూరు, ఇంద్రియాల, వంక మామిడి హైస్కూల్లల్లో సుమారు 10 లక్షల రూపాయలు ఖర్చు చేసి 8,9,10 తరగతుల విద్యార్థులకు 75 ఇంచుల ఎల్ఈడి స్క్రీన్ పై డిజిటల్ విద్యను అందించారు. ఐనా ఆ మండలంలో మొత్తం 41 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాదించక పోవడం విద్యాశాఖ నిర్లక్ష్యానికి నిదర్శనమని ఆయన అన్నారు. పేద, మధ్యతరగతి కుటుంబాలకు చెందిన విద్యార్థులకు ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయులు, విద్యాశాఖ అధికారులు విద్యను సక్రమంగా అందించని కారణంగానే యాదాద్రి భువనగిరి జిల్లా, రాష్ట్ర స్థాయిలో విద్యలో వెనుకబడి పోయిందని, భవిష్యత్తులో ఇలాంటి ఫలితాలు రాకుండా చర్యలు తీసుకోవాలని, జిల్లా కలెక్టర్ ప్రత్యేక చొరవ తీసుకొని ప్రభుత్వ పాఠశాలల్లో ఉత్తమ ఫలితాలు రావడానికి కృషి చేయాలని ఆయన కోరారు.

# పెద్దమందడిలో బిఆర్ఎస్ నాయకుల ప్రచారం

**– భారీ మెజారిటీ తో అర్.ఎస్ ని గెలిపించుకుంటం**

**– ఉపాధి హామీ ప్రజలు**

వనపర్తి ప్రతినిధి, మే 02(తీన్మార్ న్యూస్): నాగర్ కర్నూల్ పార్లమెంట్ అభ్యర్థిగా డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ గని గెలిపించాలని కోరుతూ.వనపర్తి నియోజకవర్గం పెద్దమందడి మండలంలో బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు ఇంటింటి ప్రచారం చేస్తూ ఉపాధిహామీ కూలీలను కలిసి ప్రవీణ్ కుమార్ సార్ ను కారు గుర్తుపై ఓటు వేసి గెలిపిస్తే తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి మరియు విద్యార్థుల భవిష్యత్ బాగుపడుతుందని చెప్పడం వారు ఉపాధి హామీ కూలీలకు తెలియచేశారు. ఏది ఏమైనా ప్రవీణ్ కుమార్ ను ఎంపీగా పార్లమెంటు కు పంపిస్తామని గ్రామ ప్రజలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ



కమిటీ అధ్యక్షులు సేనాపతి, మండల అధికార ప్రతినిధి సింగిరెడ్డి కురుమూర్తి, కుడుకుంట్ల ఆంజనేయులు, కొత్త వెంకటన్న, ఆటో రాజు, మండల నాయకులు గట్టు మన్యం, కొమ్ము నరసింహులు, కొమ్ము విష్ణు, కొమ్ము శివ కుమార్, ఏస్.వెంకటస్వామి, ఆర్.మహేష్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల్లో ధైర్యం నింపేందుకు పోలీసుల ఫ్లాగ్ మార్చ్

**– ఎస్ఐ హరిప్రసాద్ రెడ్డి**

పెబ్బేరు, మే 02(తీన్మార్ న్యూస్): శాంతి భద్రతలకు విఘాథం కలగకుండా, ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించడమే లక్ష్యంగా కేంద్ర సాయుధ బలగాలతో కలిసి ఎస్ఐ హరిప్రసాద్ రెడ్డి పోలీసుల కవాతు నిర్వహించారు. త్వరలో జరుగనున్న లోక్‌సభ ఎన్నికల దృష్ట్యా ప్రజలు నిర్భయంగా ఓటు హక్కును వినియోగించుకునేలా, వారిలో విశ్వాసాన్ని పెంపొందించే చర్యల్లో భాగంగా గురువారం పెబ్బేరు పట్టణంలో పోలీసులు ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. పట్టణ పోలీస్ స్టేషన్ నుంచి కేంద్ర సాయుధ బలగాలతో కలిసి ఫ్లాగ్ మార్చ్ చేపట్టారు. ఈ సందర్భంగా పోలీస్ అధికారులు మాట్లాడుతూ, ప్రజలు ఎలాంటి ప్రలోభాలకు గురికాకుండా స్వేచ్ఛగా ఓటు హక్కును వినియోగించుకోవాలని, దానికి పోలీసుల సహకారం ఎల్లవేళలా ఉంటుందని భరోసా కల్పిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్



సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీలో చేరిన రేవల్లి మండల కార్యకర్తలు

వనపర్తి ప్రతినిధి, మే 02(తీన్మార్ న్యూస్): రేవల్లి మండల కేంద్రం రజక సంఘం, వద్దగిరికి చెందిన దాదాపు 100 మంది బిఆర్ఎస్ పార్టీ కి చెందిన మహిళా కార్యకర్తలు నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా గురువారం వనపర్తి పట్టణంలోని నంది హిల్స్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన చేరికల కార్యక్రమంలో వీరికి వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి కాంగ్రెస్ పార్టీ కండువాలను కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన ప్రతి ఒక్కరు కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని రానున్న ఎంపీ ఎన్నికలలో నాగర్ కర్నూల్ పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి మల్లు రవి మీ అమూల్యమైన ఓట్లు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పర్వతాలు, మండల ఇంచార్జ్ సత్యశీల రెడ్డి, సురేష్ గౌడ్, సురేందర్, బాల్రెడ్డి సురేష్ యాదవ్ వెంకటయ్య



దేవయ్య, శ్రీనివాసులు, వెంకటస్వామి, పర్మి వెంకటస్వామి శేఖర్, పర్మి పద్మమ్మ, దాసరి పుల్లమ్మ మహిళా సంఘాల సభ్యురాలు, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# మృతుడి కుటుంబానికి రూ.5000/- ఆర్థిక సహాయం

**– అందజేసిన నూతి సైదులు ముదిరాజ్**



చిట్యాల, మే 02(తీన్మార్ న్యూస్): మున్సిపాలిటీ పరిధిలోని 1వ వార్డు శివనేనిగూడెంకి చెందిన రుద్రవరం యాదయ్య తండ్రి రుద్రవరం కిష్టయ్య నిన్న రాత్రి మరణించారు. ఈ విషయం తెలుసుకున్న స్థానిక ఎమ్మెల్యే కి సమాచారం అందజేశారు. ఎమ్మెల్యే ఆదేశాల మేరకు



వారి పార్థివ దేహాన్ని సందర్శించి, నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను ఓదార్చి, కుటుంబ సభ్యులకు రూ.5000/- రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు.

ఈ కార్యక్రమంలో రుద్రవరం సహదేవులు, శంకర్, స్వామి, చంద్రయ్య, రామ చంద్రు, నాగేష్, లింగుస్వామి, కృష్ణ, మధు, చంటీ, తదితరులు పాల్గొన్నారు.

# 10వ తరగతిలో 10/10 జిపిఏ సాధించిన సంజయ్ రెడ్డి

**– సన్మానించిన ఎమ్మెల్యే మేఘరెడ్డి**

వనపర్తి ప్రతినిధి, మే 02(తీన్మార్ న్యూస్): పెద్దమందడి మండలం, వెల్టూరు గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు ఆర్.జగదీశ్వర్ రెడ్డి(బంగ్లా బాబు), కుమారుడు రంగపురం సంజయ్ రెడ్డి మంగళవారం విడుదలైన పదవ తరగతి ఫలితాలు 10/10 జిపిఏ సాధించాడు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన ఈ విద్యార్థి ని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి నందిహిల్స్ లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శాలువాతో సన్మానించి విద్యార్థి తల్లిదండ్రులను ఆర్. జగదీశ్వర్ రెడ్డి రమాదేవి లను సైతం ఎమ్మెల్యే తుడి మేఘరెడ్డి అభినందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే టి.మేగారెడ్డి మాట్లాడుతూ, క్రిస్టియన్ పల్లి పంచవటి హాస్టల్లో ఉంటూ, తల్లిదండ్రులకు దూరంగా, కష్టపడి చదివి 10/10 ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థి రంగపురం సంజయ్ రెడ్డిని, ప్రతి విద్యార్థి ఆదర్శంగా తీసుకొని కష్టపడి చదివి, జన్మనిచ్చిన తల్లిదండ్రులకు, సొంత గ్రామానికి, జిల్లాకు, దేశానికి భవిష్యత్తులో సంజీవ్ రెడ్డి వేసే ప్రతి అడుగు బంగారు బాట కావాలని ఈ సందర్భంగా టి.మేగారెడ్డి సంతోషం వ్యక్తం చేశారు. ఎలాంటి స్వార్థం లేని మనిషి ఎవరైనా ఉన్నారంటే ఒక ఉపాధ్యాయుడైన గురువు మాత్రమేనని, గురువు శిష్యుడు ఎదుగుదల పట్ల తల్లిదండ్రుల కంటే ఎక్కువగా ఆకాంక్షిస్తారని, విద్యార్థి దశలో ఉన్నప్పుడు, గురువులు చూపిన మార్గమే భావి భవిష్యత్ ప్రణాళికలకు పునాది అవుతుందని ఎమ్మెల్యే తుడి మేఘరెడ్డి అన్నారు. ఆర్.జగదీశ్వర్ రెడ్డి మాట్లాడుతూ, ఉపాధ్యాయుల మార్గదర్శనమే ఒక్కొక్కరికి ఒక మార్గానికి దిశా నిర్దేశం




చేసిందని ఆర్. జగదీశ్వర్ రెడ్డి అన్నారు. ఒక ఉపాధ్యాయుడైన గురువు మాత్రమేనని, గురువు శిష్యుడు ఎదుగుదల పట్ల తల్లిదండ్రుల కంటే ఎక్కువగా ఆకాంక్షిస్తారని, విద్యార్థి దశలో ఉన్నప్పుడు, గురువులు చూపిన మార్గమే బావి భవిష్యత్తు ప్రణాళికలకు పునాది అవుతుందని ఆర్.జగదీశ్వర్ రెడ్డి సంతోషం వ్యక్తం చేశారు. భవిష్యత్తులోనూ ఉత్తమ విద్యను అభ్యసించి, ఉన్నత శిఖరాలను అధిరోహించి తల్లిదండ్రులకు, గురువులకు, జన్మనిచ్చిన ఊరికి మంచి పేరు తీసుకురావాలని ప్రతి విద్యార్థికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో, కాంగ్రెస్ పార్టీ వనపర్తి పట్టణ అధ్యక్షులు చీర్ల చందర్, కౌన్సిలర్ లక్ష్మి రవి యాదవ్, మణిగిల్ల తిరుపతిరెడ్డి, చీర్ల శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

# పార్సిల్ పేలి ఇద్దరు మృతి..

హైదరాబాద్ : ఒక ఇంటికి డెలివరీ చేసిన పార్సిల్ పేలింది. ఈ సంఘటనలో ఒక వ్యక్తి, అతడి కుమార్తె మరణించారు. మరో ఇద్దరు కుమార్తెలు తీవ్రంగా గాయపడ్డారు. గుజరాత్‌లోని వడాలిలో ఈ సంఘటన జరిగింది. ఆన్‌లైన్‌లో ఆర్డర్ చేసిన వస్తువు పార్సిల్ ద్వారా ఒక ఇంటికి డెలివరీ అయ్యింది. అయితే బుధవారం ఆ పార్సిల్ పేలింది.

జితేంద్ర హీరాభాయ్ వంజారా, ఆయన కుమార్తె భూమిక వంజారా ఈ సంఘటనలో మరణించారు. 9, 10 ఏళ్ల వయస్సున్న మరో ఇద్దరు కుమార్తెలు తీవ్రంగా గాయపడ్డారు. వారిని ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. కాగా, పార్సిల్ పేలి ఇద్దరు మృతి చెందగా మరో ఇద్దరు గాయపడటంపై స్థానికులు భయాందోళన చెందారు.

ఈ విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి



చేరుకున్నారు. బాంబు స్క్వాడ్‌ను రప్పించి ఆధారాలు సేకరించారు. ఈ సంఘటనపై కేసు నమోదు చేశారు. పార్శిల్‌ను ఎవరు డెలివరీ చేశారు? అది ఎందుకు పేలింది? అన్న దానిపై పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

# మద్యం మత్తులో పైలట్..విమానాన్ని నిలిపివేసిన ఎయిర్ లైన్స్



హైదరాబాద్ : అమెరికాలోని డాలస్ నుంచి జపాన్ రాజధాని టోక్యో వెళ్లాల్సిన జపాన్ ఎయిర్‌లైన్స్‌కు చెందిన విమానం అనూహ్య కారణంతో నిలిచిపోయింది. టెక్సాస్‌లోని హోటల్‌లో బస చేసిన విమాన పైలట్ ఫ్లైట్ బయలుదేరే సమయానికి మద్యం మత్తులో హోటల్ సిబ్బందితో, అతిథులతో అభ్యంతరకరంగా ప్రవర్తించినట్టుగా అధికారులు పేర్కొన్నారు. పైలట్ మద్యం మత్తులో ఉండడం, మరో పైలట్ అందుబాటులో లేని కారణంగా విమానాన్ని జపాన్ ఎయిర్‌లైన్స్ రద్దు చేసింది. అనంతరం అందులోని 157 మంది ప్రయాణికులకు ప్రత్యామ్నాయ విమానాలు ఏర్పాటు చేసింది. విమాన సిబ్బందిలో ఒకరికి అనారోగ్యం కారణంగా విమానాన్ని రద్దు చేస్తున్నట్లుగా ఎయిర్ లైన్స్ ప్రయాణికులకు తెలిపిందని స్థానిక వార్తా సంస్థ పేర్కొంది. “ఫ్లైట్ రద్దు చేయడం వల్ల అసౌకర్యానికి గురైన ప్రయాణికులకు మేము హృదయపూర్వకంగా క్షమాపణలు తెలియజేస్తున్నాం. ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకుంటాము. మా సేవలపై నమ్మకాన్ని ఉంచండి ” అని ఎయిర్‌లైన్స్ పేర్కొంది.

# ఆయిల్ ఫామ్ సాగుపై రైతులకు అవగాహన సదస్సు

**– ఆయిల్ ఫామ్ సాగు రైతులకు లాభదాయకం: జిల్లా వ్యవసాయ అధికారి ఆదిరెడ్డి**



జూలపల్లి: జూలపల్లి మండలం కుమ్మరి కుంట గ్రామంలో రైతులకు ఆయిల్ ఫామ్ సాగుపై అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సదస్సులో జిల్లా వ్యవసాయ అధికారి ఆదిరెడ్డి, జిల్లా ఉద్యాన శాఖ అధికారి జగన్మోహన్ రెడ్డి మాట్లాడుతూ.. ఆయిల్ ఫాం సాగు రైతులకు ఎంతో లాభదాయకమని అన్నారు. ఎఫ్‌ఈఓ కంపెనీ ద్వారా ఆయిల్ ఫామ్ కొనుగోలు చేస్తామని చట్టబద్ధమైన పంట ఆయిల్ ఫామ్ సాగు. నేరుగా రైతుల ఖాతాలో డబ్బులు జమ అవుతాయని తెలిపారు. ఈ పంటకు లోను సదుపాయం ఉంటుందని అన్నారు. జిల్లాలో రెండు లక్షల పదివేల ఎకరాలకు విస్తరించిందని, ఎస్సీ ఎస్టీలకు 100% సబ్సిడీ అందిస్తున్నారని పెద్ద ఎత్తున ఈ పంటను వేసుకొని లాభాలు ఘటించాలని సబ్సిడీని పొందాలని మొక్కలు ఎదిగిన తర్వాత ప్రతి నెలకు కాపునందిస్తాయని అన్నారు. మండలంలో ప్రస్తుతం 150 ఎకరాలకు ఈ పంటను వేశారని, దీనిని రైతులు అధిక మొత్తంలో సాగు చేసి లాభాలను ఘటించాలని, రైతులకు తక్కువ వడ్డీకి బ్యాంకుల ద్వారా కూడా లోను అందిస్తున్నారని తెలిపారు. మహిళలు ముందుకు వస్తే కోల్డ్ స్టోరేజీ వేసుకునే వెసులుబాటు ఉందని అన్నారు. కూరగాయల సాగులో జూలపల్లి మండలం ముందు ఉందని అన్నారు. ఎరువులు విత్తనాలు నాణ్యమైనవి లభించే విధంగా కృషి చేస్తానని తెలిపారు . అలాగే బోరుబావులకు భూగర్భజల శాఖ నుండి అనుమతులు పొందాలని అన్నారు. మన దేశంలో పండే పంటలను మన దేశ ప్రజలకు ఉపయోగపడే విధంగా తీసుకురావాలనే విధానం ఉందని అన్నారు.

ఆయిల్ ఫామ్ లో అంతర్ పంటల సాగు కూరగాయలు పండించుకునే వెసులుబాటు కూడా ఉంటుందని తెలిపారు. మిరప సాగులో నల్ల తామర పురుగు సశరక్షణ చర్యలపై రైతులకు అవగాహన కల్పించారు .25 సంవత్సరాల వరకు ఆదాయం పొందవచ్చునని అన్నారు. కార్యక్రమంలో జిల్లా ఉద్యాన శాఖ అధికారి జగన్మోహన్ రెడ్డి, ఉద్యాన పంటల అధికారిని జ్యోతి, ఎడిబి మేనేజర్ గోపాలకృష్ణ ,ఎఫ్ పి ఓ సంజన వేణి రాజయ్య, ఎఫ్ పి ఓ లు ఏఈవోలు శ్రీవాణి, కిరణ్మయిలు, మహిళలు పాల్గొన్నారు.

# కస్తూర్బా విద్యార్థిని అవంతికను డిఈఓ గోవిందరాజులు సన్మానం



పెబ్బేరు, మే 02(తీన్మార్ న్యూస్): 10వ తరగతి పరీక్ష ఫలితాల్లో 9.8 జీపీఏ సాధించి ప్రథమ స్థానంలో నిలిచిన శ్రీరంగాపురం కెజిబివి విద్యార్థిని పెబ్బేరు మండలం, రంగాపురం గ్రామానికి చెందిన జి. రఘు కుమార్ లక్ష్మి దంపతుల చిన్న కూతురు అవంతికను వనపర్తి డీఈఓ గోవిందరాజులు బుధవారం శాలువాతో సన్మానించి అభినందించారు. ఈ సందర్భంగా గోవిందరాజులు మాట్లాడుతూ.. విద్యార్థులు లక్ష్యాన్ని ఎంచుకొని ఆ దిశగా ఉన్నత విద్యను అభ్యసించాలని సూచించారు. కార్యక్రమంలో కేజీబివి పాఠశాల జిల్లా అధికారి సుబ్బలక్ష్మి, ఎస్ఓ వాణి తదితరులు పాల్గొన్నారు. పదవ తరగతిలో అత్యధిక మార్కులు సంపాదించిన అవంతికను రంగాపురం గ్రామస్తులు అభినందించారు. తల్లిదండ్రులు సంతోషం వ్యక్తం చేశారు.

# తెలంగాణలో నిప్పుల వాన..!



హైదరాబాద్ : తెలంగాణలో భానుడు నిప్పులు కురిపిస్తున్నాడు. ఉదయం నుంచే ఎండలు మండుతుండడంతో జనం తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. రోజు రోజుకు ఉష్ణోగ్రతలు రికార్డు స్థాయికి పెరుగుతున్నాయి. పెరుగుతున్న ఎండలకు తోడు వడగాలులు వీస్తుండడంతో ఇండ్ల నుంచి బయటకు వచ్చేందుకు జనం జంకుతున్నారు. బుధవారం జగిత్యాల జిల్లా జైనాలో 46.2, నల్గొండ జిల్లా మాడుగులపల్లిలో 46.2 డిగ్రీల గరిష్ఠ ఉష్ణోగ్రత నమోదైంది. అల్లీపూర్ (జగిత్యాల) 46.1, కొత్తగట్టు (కరీంనగర్) 46, కోల్వాయి (జగిత్యాల) 46, వీణవంక 46, దూల్‌మిట్ట (సిద్దిపేట) 45.9, వెల్గటూరు (జగిత్యాల) 45.9, తెల్దేవరపల్లె 45.8 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదైనట్లు టీఎస్‌డీపీఎస్ వివరించింది. ఇదిలా ఉండగా.. రాగల ఐదురోజుల పాటు రాష్ట్రంలో వడగాలులు వీస్తాయని వాతావరణ శాఖ హెచ్చరించింది. ఈ నెల 2న కరీంనగర్, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి జిల్లాల్లో దీర్ఘకాల వడగాలులు వీస్తాయని పేర్కొంది. ఈ మేరకు ఆయా జిల్లాలకు ఆరెంజ్ అలెర్ట్‌ను ప్రకటించింది. 3న నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, భూపాలపల్లి, హన్మకొండ, మహబూబాబాద్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో అక్కడక వడగాలులు వీస్తాయని పేర్కొంది. 4న ఆదిలాబాద్, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కామారెడ్డి, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో అక్కడక్కడ వడగాలులు వీస్తాయని పేర్కొంది. ఆయా జిల్లాలకు ఆరెంజ్ అలెర్ట్ జారీ చేసింది.

# నూతన త్రాగునీటి ట్యాంక్ ను ప్రారంభించిన మక్తల్ ఎమ్మెల్యే



ఆత్మకూర్, మే 02(తీన్మార్ న్యూస్): వనపర్తి జిల్లా, ఆత్మకూరు మండలం, పిన్నెంచెర్ల గ్రామంలో దర్గా దగ్గర నిర్మించిన నూతన వాటర్ ట్యాంక్ ను గురువారం రోజు మక్తల్ నియోజకవర్గ శాసనసభ్యులు వాకిటి శ్రీహరి ప్రారంభించారు. ఈ సందర్భంగా వాటర్ ట్యాంక్ నిర్మించిన గ్రామ పెద్దలను మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి శాలువాతో సన్మానించారు. ప్రస్తుతం ఉన్న తీవ్ర ఎండాకాలం దృష్ట్యా వాటర్ ట్యాంక్ ను నిర్మించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో టిపిసిసి అధికార ప్రతినిధి కేశం నాగరాజుగౌడ్, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు రహమతుల్లా, తులసిరాజ్, నల్గొండ శ్రీనివాస్, గంగాధర్ గౌడ్, రఫీ, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థిని అభినందించిన మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి



ఆత్మకూర్, మే 02(తీన్మార్ న్యూస్): తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వెలుబడిన పదవ తరగతి ఫలితాలలో వనపర్తి జిల్లా, ఆత్మకూరు మండలం, మూలమల గ్రామానికి చెందిన కావలి ఏసు సునీత దంపతుల కుమారుడు కే సత్యానందం స్థానిక శ్రీవాణి హై స్కూల్ పాఠశాలలో విద్యను అభ్యసిస్తున్నాడు. ఈ సందర్భంగా పదో తరగతి ఫలితాల్లో 9.3 జీపీఏ సాధించారు ఈ సందర్భంగా గ్రామంలోని వివిధ కార్యక్రమాలలో మక్తల్ ఎమ్మెల్యే ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా సత్యానందం ను శాలువాతో సన్మానించారు. భవిష్యత్తులో బాగా చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని విద్యార్థికి సూచించారు. ఇట్టి కార్యక్రమంలో గ్రామ పెద్దలు రహమతుల, రాజశేఖర్ రెడ్డి, ప్రతాపరెడ్డి, శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

# మతోన్మాద శక్తుల ఓటమికి సీపీఐ(ఎం) కృషి

**– హైదరాబాద్‌లో ఇండియా కూటమి అభ్యర్థిని గెలిపిద్దాం.. :సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎండి.అబ్బాస్**

**– చాదర్‌ఘాట్‌లో సీపీఐ(ఎం) నేతలతో కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి ఎండీ వలీ ఉల్లా సమీర్ సమావేశం**



ధూల్ పేట్: భారత రాజ్యాంగ రక్షణకు, దేశంలో మతోన్మాద శక్తులను ఓడించడానికి సీపీఐ(ఎం) నికరంగా కృషి చేస్తుందని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎండి.అబ్బాస్ అన్నారు. హైదరాబాద్ పార్లమెంట్ స్థానానికి పోటీ చేస్తున్న ఇండియా కూటమికి చెందిన కాంగ్రెస్ అభ్యర్థి ఎండి.వలీ ఉల్లా సమీర్ చాదర్‌ఘాట్‌లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సీపీఐ(ఎం) ప్రతినిధి బృందంతో సమావేశమయ్యారు.

ఈ సందర్భంగా ఇరుపార్టీల నాయకులు ప్రచార వ్యూహం, ప్రజలను విస్తృతంగా కలిసి ఇండియా కూటమి అభ్యర్థిని గెలిపించేందుకు తీసుకోవాల్సిన చర్యల గురించి చర్చించారు. అనంతరం మీడియా సమావేశంలో ఎం.డీ. అబ్బాస్, ఎం.డీ.వలీ ఉల్లా సమీర్ మాట్లాడారు. ప్రజల మధ్య మత వైషమ్యాలు సృష్టిస్తున్న బీజేపీని, స్థానిక ప్రజా సమస్యల పరిష్కారం పట్ల శాస్త్రీయ వైఖరి లేకుండా ఉద్రేకాలు పెంచేలా వ్యవహరిస్తున్న ఎంఐఎంలను ఓడించాలని పిలుపునిచ్చారు. పదేండ్ల బీజేపీ పాలనలో దేశంలో ప్రజలు మరింత పేదరికంలోకి నెట్టబడితే.. అదానీ, అంబానీ లాంటి బడా పెట్టుబడిదారుల ఆస్తులు వందల రెట్లు పెరిగాయని చెప్పారు. బీజేపీ నాయకత్వంలోని మోడీ సర్కార్ విధానాల వల్ల సామాన్య ప్రజల ఆదాయాలు గణనీయంగా పడిపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ పరిస్థితుల్లో ఇండియా కూటమి అభ్యర్థిని గెలిపించడం ప్రజలు తమ కర్తవ్యంగా భావించాలని, హస్తం గుర్తు పై ఓటు వేసి ఎండీ.వలీ ఉల్లా సమీర్‌ను గెలిపించాలని కోరారు. మే 4వ తేదీ సాయంత్రం సంతోష్‌నగర్ చౌరస్తా ఆలం కుంద్మీరి భవన్‌లో నిర్వహించే సీపీఐ(ఎం) బహిరంగ సభకు ఇరుపార్టీల నేతలు హాజరవుతారని చెప్పారు. ఈ సమావేశంలో సీపీఐ(ఎం) హైదరబాద్ సౌత్ జిల్లా నేతలు పి.నాగేశ్వర్, ఎం.మీన, అబ్దుల్ సత్తార్, ఎం.బాలు, కె.జంగయ్య, కాంగ్రెస్ నాయకులు హర్షద్, సంజరు తదితరులు పాల్గొన్నారు.

# నల్లగొండ ఎంపీ అభ్యర్థి శానంపూడి సైదిరెడ్డి గెలుపు కొరకు బిజెపి నాయకులు ప్రచారం



నేరేడుచర్ల, మే 02(తీన్మార్ న్యూస్): నేరేడుచర్ల మండలం, దిర్శించర్ల గ్రామంలో భారతీయ జనతా పార్టీ నల్గొండ పార్లమెంట్ అభ్యర్థి శానంపూడి సైదిరెడ్డి గెలుపును కాంక్షిస్తూ ఇంటింటి ప్రచారం లో పాల్గొన్న బిజెపి నల్గొండ పార్లమెంట్ ఇంచార్జీ తమిళనాడు భారతీయ జనతా పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మురుగానందన్ వారు మాట్లాడుతూ బిజెపి గెలవబోతున్న 400 స్థానాల్లో నల్గొండ ఉంటుంది. బ్యాలెట్ పెపర్ లో కమలం గుర్తు నెంబర్ 4 దేశంలో బిజెపి గెలవబోయే స్థానాలు 400 అని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు పార్థనబోయిన విజయ్ కుమార్, మండల కో ఆర్డినేటర్ చింతలచెర్వు సతీష్, కోశాధికారి గొడ్డేటి పవన్, బూత్ అధ్యక్షులు జొన్నలగడ్డ శ్రీను, పంగ వెంకన్న, పత్తేపురం వెంకటేశం, పంగ వెంకటేశ్వర్లు, జొన్నల గడ్డ వెంకటరమణ, తదితరులు పాల్గొన్నారు.

# 16.7 కిలోల బరువున్న భారీ కణితిని తొలిగించిన వైద్యులు



హైదరాబాద్ : 27 ఏళ్ల వ్యక్తి వెనుక భాగంలో 10 గంటల క్లిష్టమైన శస్త్రచికిత్సలో 16.7 కిలోల బరువున్న భారీ కణితిని విజయవంతంగా తొలగించారు వైద్యులు. పసిఫిక్ దీవులకు చెందిన ఈ రోగికి 2008 నుండి 58ఐ50 సెంటీమీటర్ల క్యాన్సర్ కాని కణితి ఉందని గురుగ్రామ్ ఫోర్టిస్ మెమోరియల్ రీసెర్చ్ ఇన్స్టిట్యూట్ వైద్యులు తెలిపారు. “జెయింట్ న్యూరోఫైబ్రోమా” అనేది ఒక రకమైన పరిధీయ నరాల కణితి. ఇది చర్మంపై లేదా శరీరంపై మృదువైన గడ్డలను ఏర్పరుస్తుంది, ఇవి ఎక్కువ కాలం పాటు క్రమంగా చాలా పెద్ద పరిమాణంలో పెరుగుతాయని ఎఫ్ఎంఆర్ఐ సర్జికల్ ఆంకాలజీ సీనియర్ డైరెక్టర్ నిరంజన్ నాయక్ తెలిపారు. జన్యు అసాధారణతలు అటువంటి కణితులకు దారితీస్తాయి, “ఇది కదలికను పరిమితం చేయడం ద్వారా రోగి యొక్క జీవన నాణ్యతను దెబ్బతీస్తుంది. అందవికారంగా కనపడడం, అసౌకర్యం లేదా నొప్పి. ఏదైనా పొరపాటున దెబ్బ తగులుతే భారీ రక్తస్రావం కలిగిస్తుందని డాక్టర్ చెప్పారు. కణితి పరిమాణం, కేసు సంక్లిష్టతతో సంబంధం ఉన్న అధిక ప్రమాదం కారణంగా ఆ వ్యక్తికి అనేక చోట్ల ఆసుపత్రులలో శస్త్రచికిత్స నిరాకరించారు. “ఈ కణితులు చాలా వాస్కులర్ స్వభావం కలిగి ఉంటాయి. చాలా ప్రాంతాలలో పెద్ద మొత్తంలో రక్తం కలిగి ఉంటాయి” అని డాక్టర్ నాయక్ వివరించారు. అందువల్ల, ఇది శస్త్రచికిత్స సమయంలో నియంత్రిత లేని రక్తస్రావం.. అధిక ప్రమాదాన్న పెంచుతుందని ఆయన అన్నారు. ఈ ప్రమాదాన్ని తగ్గించడానికి, బృందం 11 ముఖ్యమైన రక్త నాళాలను నిరోధించే రెండు విధానాలతో చికిత్సను పూర్తి చేసారు.

# విద్య ఒక్కటే మనిషిని గొప్ప స్థానం కు తీసుకు పోతుంది

**– పలుసా శంకర్ గౌడ్ ఎచ్ఎం**



వనపర్తి ప్రతినిధి, మే 02(తీన్మార్ న్యూస్): అత్యధిక మార్కులు సాధించిన సాత్విక్ మరియు శ్రీ వినయలను సన్మానం చేసిన సాహితీ కళా వేదిక వనపర్తి జిల్లా అధ్యక్షులు పలుస శంకర్ గౌడ్ ఇటీవల వెలువడిన ఇంటర్ ఫలితాలలో 960/1000 కి సాధించిన ఇంటర్ 2వ సంవత్సరం విద్యార్తి మహబూబ్ నగర్ పట్టణానికి చెందిన సాత్విక్ మరియు ఇంటర్ మొదటి సంవత్సరం 464/470 సాదించిన శ్రీవినయ విద్యార్థులను వారి ఇల్లు దగ్గరకి వెళ్లి శాలువాతో సన్మానించారు. పలుస శంకర్ గౌడ్ మాట్లాడుతూ, భవిష్యత్తులో ఉన్నత శిఖరాలు అధిరోహించాలని, ప్రణాళిక ప్రకారం చదవి విజయం సాధించవచ్చు అన్నారు. ఈ కార్యక్రమం లో బైరోజు చంద్రశేఖర్, బి.శ్రీనివాస్, అరవింద్, నాగమణి, శ్రీలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

# భువనగిరి పార్లమెంటు స్థాయి రజకుల ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేయండి

**– కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి నెమ్మాని సుబ్రహ్మణ్యం**



భువనగిరి జిల్లా ప్రతినిధి, మే 02(తీన్మార్ న్యూస్): జిల్లా కేంద్రంలోనీ దీప్తి హోటల్ లో జరిగే భువనగిరి పార్లమెంట్ స్థాయి రజకుల ఆత్మీయ సన్నాహక సమావేశ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి నేమ్మని సుబ్రహ్మణ్యం కోరారు. అనంతరం ఆయన మాట్లాడుతూ....

నేడు దీప్తి హోటల్ లో భువనగిరి పార్లమెంట్ స్థాయి రజకుల సన్నాక ఆత్మీయ సమ్మేళనానికి భువనగిరి పార్లమెంట్ పరిధిలోని అన్ని మండలాల్లోని అన్ని గ్రామాల్లోని రజకులు మరియు రజక యువకులు పెద్ద ఎత్తున తరలివచ్చి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

# ఓయో లాడ్జిలో లవర్స్

**ప్రియుడు అనుమానాస్పద మృతి**

హైదరాబాద్: ప్రియురాలితో కలిసి ఓయో లాడ్జీలో బస చేసిన యువకుడు అనుమానాస్పద స్థితిలో మృతిచెందిన ఘటన ఎస్సార్నగర్ ఠాణా పరిధిలో జరిగింది. ఎస్సై శ్రావణ కుమార్ వివరాల ప్రకారం..మహబూబ్ నగర్ జిల్లా జడ్చర్లకు చెందిన హేమంత్ (28) ఇటుకల వ్యాపారి ఆదే ప్రాంతానికి చెందిన యువతి(27)తో ఏడేళ్ల కిందట పరిచయం ఏర్పడగా.. అది ప్రేమగా మారింది. ఇద్దరూ కలిసి సోమవారం నగరంలో జరిగిన ఓ శుభకార్యానికి హాజరై రాత్రి ఎస్సార్ నగర్ లోని ఓయో టౌన్ హౌస్ లో గది తీసుకొని బస చేశారుమద్యం తాగి రాత్రి 2 గంటల ప్రాంతంలో హేమంత్ బాత్రూంకు వెళ్లాడు. ఎంతకు బయటకు రాకపోవడంతో యువతి వెళ్లి చూడగా అపస్మారకస్థితిలో హేమంత్ వున్నాడు.

# మెదక్ జిల్లాల్లో స్వతంత్రుల దెబ్బ

మెదక్, మే 2: మెదక్, జహీరాబాద్ నియోజక వర్గాల్లో పెద్ద సంఖ్యలో నామినేషన్లు వేసిన స్వతంత్ర అభ్యర్థులను తమ వైపు తిప్పుకునేందుకు మూడు ప్రధాన పార్టీలు గాలం వేస్తున్నాయి.స్వతంత్ర అభ్యర్థులు , చిన్న పార్టీల నుండి ఎక్కువ మంది బరిలో ఉంటే వారు తమ విజయావకాశాలను దెబ్బ తీస్తారని, వారిని ఎలాగైనా తమ పార్టీ లో చేర్చుకోవాలని మెదక్, జహీరాబాద్ నియోజకవర్గలా పరిధిలో మూడు ప్రధాన పార్టీలు అన్ని ప్రయత్నాలు చేస్తున్నాయి.రెండు లోక్ సభ నియోజక వర్గాలలో, మూడు ప్రధాన పార్టీల మధ్య తీవ్ర పోటీ ఉ ండటంతో, స్వతంత్ర అభ్యర్థులను తమ పార్టీ లో చేర్చుకుంటే తమ అభ్యర్థుల విజయ అవకాశాలు పెరుగుతాయని ఆయా పార్టీలు భావిస్తున్నాయి. ఇప్పటికే మెదక్ నియోజక వర్గం నుండి స్వతంత్ర అభ్యర్థిగా నామినేషన్ వేసిన పృథ్వీరాజ్ అనే వ్యక్తి, కాంగ్రెస్ అభ్యర్థి నీలం మధు, సంగారెడ్డి కాంగ్రెస్ అధ్యక్షురాలు నిర్మల జగ్గా రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీ లో చేరారు.మెదక్ లోక్ సభ నియోజక వర్గానికి, మొత్తం 54 నామినేషన్లు రాగా, అందులో ఒక్కటి తిరస్కరించారు. ఒకరు కాంగ్రెస్ పార్టీ లో చేరటంతో, అతను సోమవారం నామినేషన్ ఉప సంహరించుకోనున్నారు. ఎన్నికల బరిలో 52 మంది ఉండటంతో వారంతా పోటీలో ఉంటే, నాలుగు ఈవీఎం లు ఉ పయోగించాల్సి వస్తుంది. నాలుగు ఈవీఎంలు ఉపయోగించడం కూడా, తమ తమ అభ్యర్థుల విజయావకాశాలను దెబ్బతీస్తాయని, మూడు ప్రధాన పార్టీలు కూడా భావిస్తున్నాయి.ఆయా పార్టీల నాయకులూ తరచుగా ఫోన్ చేయటం, సంప్రదింపుల కోసం ఇంటికి తరచుగా వస్తుండటంతో, నామినేషన్ ఉప సంహరించుకోవడం ఇష్టం లేని స్వతంత్ర అభ్యర్థులు ఫోన్ స్విచ్ అఫ్ చేసుకునే వారికీ అందుబాటులో లేకుండా వెళ్లారని సమాచారం.జహీరాబాద్ నియోజకవర్గానికి కూడా 40 మంది నామినేషన్లు వేయగా, అందులో ఎన్నికల అధికారులు 14 నామినేషన్లు తిరస్కరించడంతో, ప్రధాన పార్టీల పని ఒకింత సులువు అయ్యిందని చెప్పొచ్చు. ఇక్కడ కూడా, ఇంకా 26 మంది బరిలో ఉండటంతో, మూడు ప్రధాన పార్టీలో కూడా స్వతంత్ర పార్టీ అభ్యర్థులను ఎలాగైనా తమ పార్టీలో చేర్చుకోవాలని తమ తమ ప్రయత్నాలు ముమ్మరం చేసాయి.26 మంది అభ్యర్థులు ఉంటె, రెండు ఈవీఎంలు ఉపయోగించాలిసిన పరిస్థితి వస్తుందని, అది తమ విజయావకాశాలను ప్రభావితం చేస్తున్నదని మూడు ప్రధాన పార్టీలు అంటున్నాయి.స్వతంత్ర అభ్యర్థులు ఎక్కువమంది బరిలో ఉంటె, వారికీ కేటాయించిన గుర్తులు తమ గుర్తులను పోలి ఉంటే కూడా తమ తమ అభ్యర్థుల విజయావ కాశాలను ప్రభావితం చేస్తాయని ఆయా పార్టీ నాయకులూ భావిస్తు న్నారు. అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ, నామినేటెడ్ పోస్టు ఇస్తామని స్వతంత్రులను తమ పార్టీలోకి వెల్కమ్ చెబుతుంటే, తమ పార్టీలో పదవులు ఇస్తామని బీఆర్ఎస్, బీజేపీ పార్టీలు స్వతంత్ర అభ్యర్థులను ఆకర్శించే ప్రయత్నం చేస్తున్నాయి.

# భువనగిరలో క్రాస్ ఓటింగ్ టెన్షన్...

నల్గొండ, మే 2: తెలంగాణలో పార్లమెంటు ఎన్నికలు రక్తి కడుతున్నాయి. ఇటీవల ఓ బహిరంగ సభలో టీపీసీసీ చీఫ్, సీఎం రేవంత్ రెడ్డి ఓ ఆరోపణ చేశారు. రాష్ట్రంలోని 17 ఎంపీ సీట్లలో కనీసం నాలుగు చోట్ల బీఆర్ఎస్, బీజేపీతో కుమ్మక్కయ్యింది. ఆ స్థానాల్లో బీజేపీ అభ్యర్థులను గెలిపించేందుకు బీఆర్ఎస్ తెరవెనుక సహకారం అందిస్తోంది. దీనికోసం తమ పార్టీ నుంచి డమ్మీ అభ్యర్థులను బరిలోకి దింపింది అన్నది ఆ సంచలన ఆరోపణ. కానీ, బీఆర్ఎస్ వైపు నుంచి ఈ ఆరోపణలను తిప్పికొట్టే ప్రయత్నం పెద్దగా ఏదీ జరగలేదు.

సీఎం రేవంత్ రెడ్డి ఇలా చేసిన ఆరోపణల్లోని నాలుగు లోక్ సభా నియోజకవర్గాల్లో ఉమ్మడి నల్గొండ జిల్లా పరిధిలోని భువనగిరి పార్లమెంటు స్థానం ఒకటి.భువనగిరి ఎంపీ సీటు విషయంలో బీఆర్ఎస్ చేతులు ఎత్తేసిందా అన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. అభ్యర్థి ఎంపిక నుంచి మొదలు.. ప్రస్తుతం జరుగుతున్న ప్రచారం దాకా బీఆర్ఎస్ లో పెద్దగా ఉత్సాహం కనిపించడం లేదు. మాజీ సీఎం, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఈ నియోజకవర్గంలో ఇప్పటికే రోడ్ షో కూడా జరిపి ప్రచారం చేసినా, కేడర్ లో జోష్ నింపడంలో కేసీఆర్ పర్యటన పెద్దగా ఉపయోగపడలేదన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది. ఈ సీటు నుంచి టికెట్ ఆశించిన తెలంగాణ ఉద్యమకారుడు జిట్టా బాలక్రిష్ణారెడ్డికి టికెట్ ఇచ్చి ఉంటే, 2014 విజయం సాధించిన సీటును తిరిగి దక్కించుకునేందుకు అవకాశం ఉండేదని, కనీసం గట్టి పోటీ ఇవ్వగలిగేదన్న విశ్లేషణలు ఉన్నాయి. కానీ, ఎంపీ సీటు పరిధిలోని ఏడు అసెంబ్లీ సెగ్మెంట్లలో ఇబ్రహీంపట్నం మినహా మిగిలిన ఆరు సెగ్మెంట్లకు ఏమాత్రం పరిచయం లేదని క్యామ మల్లేష్ యాదవ్ కు టికెట్ ఇవ్వడంతో ముందే ఓటమిని అంగీకరించిందా అన్న అనుమానాలను వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం నియోజకవర్గంలో బీఆర్ఎస్ అభ్యర్థి ప్రచారంలో, ఓటర్లను కలుసుకోవడంలో, పర్యటనల్లో వెనకబడి ఉన్నారు. ఆయనకు సహకరిస్తున్న నియోజకవర్గ నాయకత్వం కూడా పెద్దగా లేదు. దీంతో ఎక్కడా బీఆర్ఎస్ ప్రచార హవా కనిపించడం లేదు.ఏడు అసెంబ్లీ సెగ్మెంట్లలో ఒక జనగామలోనే పార్టీ ఎమ్మెల్యేగా ఉండగా, ఆలేరు, భువనగిరి, ఇబ్రహీంపట్నం, మునుగోడు, నకిరేకల్, తుంగతుర్తి నియోజకవర్గాల్లో కాంగ్రెస్ ఎమ్మెల్యేలు ఉన్నారు. ఈ ఆరు చోట్ల కాంగ్రెస్ ఎమ్మెల్యేలకు మొన్నటి అసెంబ్లీ ఎన్నికల్లో వచ్చిన ఓట్ల మెజారిటీనే ఏకంగా 2.73 లక్షలు కావడం గమనార్హం. 18 లక్షల దాకా ఓట్లున్న భువనగిరి ఎంపీ సీటును దక్కించుకోవాలంటే పోలైన ఓట్లలో కనీసం 6 లక్షల మార్కు చేరుకోవాలన్న అంచనాలు ఉ న్నాయి. భువనగిరి ఎంపీ సీటును దక్కించుకున్న బీఆర్ఎస్ కు 4.48 లక్షలు ఓట్లు వచ్చాయి. 2019 ఎన్నికల్లో ఓటమి పాలైన ఆ పార్టీకి 5.27 లక్షలు వచ్చాయి. ఈ సారి కనీసం 6లక్షల పైచిలుకు ఓట్లు వస్తే గెలిచే అవకాశాలు తక్కువ. ఇప్పటికే పోటీ బీజేపీ వర్సెస్ కాంగ్రెస్ మధ్య జరుగుతుందని బాగా ప్రచారం అయిన నేపథ్యంలో బీఆర్ఎస్ ఒక విధంగా ఆత్మరక్షణలో ఉంది. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలో ఉ ండడం, ఆరు అసెంబ్లీ సెగ్మెంట్లలో పార్టీ ఎమ్మెల్యేలు ఉండడం వంటి కాంగ్రెస్ కు పాజిటివ్ అంశాలు. కేంద్రంలో తిరిగి బీజేపీ అధికారంలోకి వస్తుందని, మోడీ మూడో సారి ప్రధాని అవుతారని మోడీ చరిష్మాపై ఆధారపడుతున్న బీజేపీ అంచనాల్లేకుండా బరిలోకి దిగినా ప్రచారంలో ఊపుమీదుంది. బీజేపీ అభ్యర్థి 2014లో ఎంపీగా గెలిచి ఉండడం, 2019 లో స్వల్ప ఓట్ల తేడాతోనే ఓడిపోయి ఉండడం, ఎంపీ నియోజకవర్గంలో పరిచయాలు బాగా కలిగి ఉండడం బీజేపీకి పాజిటివ్ అంశాలుగా ఉన్నాయి. కానీ, బీఆర్ఎస్ కు అనుకూలమైన వాతావరణమే లేదన్న అభిప్రాయం బలంగా ఉంది.ఈ ఎన్నికల్లో భువనగిరిలో వెనుకబడిపోయినట్లు కనిపిస్తున్న బీఆర్ఎస్ ఓట్లు బీజేపీ అభ్యర్థికి క్రాస్ అవుతాయన్న ప్రచారం రెండు మూడు రోజులుగా ఊపందుకుంది. బీజేపీ అభ్యర్థి గతంలో బీఆర్ఎస్ కు చెందిన వాడు కావడం, ఇదే నియోజకవర్గంలో బీఆర్ఎస్ నుంచి ఎంపీగా గెలిచి ఉండడం, ఆయన సామాజిక వర్గం గౌడ్లకు అత్యధిక ఓట్లు ఉండడం, బీఆర్ఎస్ అభ్యర్థికి నియోజకవర్గంలో పెద్దగా ఎక్స్ పోజర్ లేకపోవడం, కాంగ్రెస్ ను నిలవరించడానికి బీఆర్ఎస్ చేస్తున్న ప్రయత్నాల్లో భాగంగానే ఈ ప్రచారం జరుగుతోంది. బీజేపీ అభ్యర్థి బూర నర్సయ్య గౌడ్ కు ఉన్న బీఆర్ఎస్ లో ఉన్న వ్యక్తిగత పరిచయాలతో ఆయన అన్ని పార్టీల్లోని తమ సామాజిక వర్గానికి చెందిన వారిని, మాజీ పార్టీలోని సంబంధాలను ఇప్పటికీ కొనసాగిస్తుండడంతో ఈ ఎన్నికల్లో బీఆర్ఎస్ లోని ఒక వర్గం పార్టీతో నిమిత్తం లేకుండా బూర నర్సయ్య గౌడ్ సహకరిస్తుందన్న ప్రచారం నేపథ్యంలో ఈ ఎన్నికల్లో బీఆర్ఎస్ ఓట్లు బీజేపీకి క్రాస్ అవుతాయన్న అభిప్రాయం బలంగా వ్యక్తమవుతోంది.

# సంక్షేమ కరపత్రాలను అందజేసి ఓట్లు

## అభ్యర్థించిన ఎమ్మెల్సీ డిసి గోవిందరెడ్డి

బద్వేలు: బద్వేలు నియోజకవర్గం పరిధిలో బద్వేలు మున్సిపాలిటీ లో చెన్నకేశంపల్లె విస్తృత ప్రచారం నిర్వహించారు. ముందుగా పుష్పగుచ్ఛలను శాలువాలతో సత్కరించి ఘన స్వాగతం పలికారు. ఎమ్మెల్సీ డి సి గోవింద రెడ్డి ఇంటింటి ప్రచారం నిర్వహించారు గడపగడపకు వెళ్లి ఐదేళ్ల కాలంలో వైయస్సార్ సిపి ప్రభుత్వం అమలు చేసిన అభివృద్ధి సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరించారు. అలాగే ప్రస్తుత మేనిఫెస్టోలో పొందుపరిచిన సంక్షేమ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ జోరుగా ప్రచారాన్ని కొనసాగించారు. ఇంటింటా ప్రచారంలో ప్రతి ఒక్కరిని ఆప్యాయంగా చిరునవ్వుతో పలకరిస్తూ బద్వేలు అసెంబ్లీ అభ్యర్థి దాసరి సుధమ్మకి, కడప ఎంపీ అభ్యర్థి వైఎస్ అవినాష్ రెడ్డిలకు ఓట్లు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని అభ్యర్థించారు. ఫ్యాన్ గుర్తుకు రెండు ఓట్లు వేయాలని కోరారు. ప్రతి ఒక్కరూ వైయస్సార్ సీపీకే ఓటు వేస్తామని చెప్పడంతో వారు చిరునవ్వుతో ముందుకుసాగారు. వికలాంగులు ,వృద్ధులు, చేతివృత్రులు చేసుకునేవారు , అనారోగ్యంతో మంచంలో ఉన్న వారిని కూడా పలకరిస్తూ వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకుని ధైర్యంగా ఉ ండండి. మళ్లీ మన జగనన్న ప్రభుత్వం వస్తుందని వారికి భరోసా కల్పిస్తూ ప్రచారాన్ని ముందుకు సాగించారు. గ్రామంలో ఏమైనా సమస్యలుంటే తమ దృష్టికి తీసుకురావాలని కోరారు. మళ్లీ సంక్షేమ పథకాలు అభివృద్ధి కొనసాగాలంటే మళ్ళీ జగనన్ననే ముఖ్యమంత్రిని చేసుకోవాలని ఓటర్లను కోరారుఈ కార్యక్రమంలో నియోజకవర్గం బూత్ కన్వీనర్ల సమన్వయకర్త రమణారెడ్డి గారు,మున్సిపల్ చైర్మన్ రాజగోపాల్ రెడ్డి, కూడా చైర్మన్ సింగసాని గురు వోహన్, బద్వేల్ జడ్పిటిసి పోల్ రెడ్డి, ఎంపీపీ రామసుబ్బారెడ్డి, మార్కెట్ యార్డ్ చైర్మన్ శ్రీరాములు, ఏపీ టూరిజం డైరెక్టర్ అల్లా ప్రకాష,మున్సిపల్ అధ్యక్షులు సుందర్ రామిరెడ్డి, మున్సిపల్ కన్వీనర్ యద్దారెడ్డి,

స్వచ్ఛ్ ఆంధ్ర డైరెక్టర్ కేశవరెడ్డి, ఏరియా కన్వీనరపంగా చెన్న కృష్ణారెడ్డి,మాజీ ఎంపీపీ వెంకటేశ్వర రెడ్డి, మండల కన్వీనర్ మల్లేశ్వర్ రెడ్డి, జనరల్ సెక్రెటరీ రామ సుబ్బారెడ్డి , పోలి రెడ్డి, కౌన్సిలర్లు ఓబుల్ రెడ్డి, మౌలాలి, వెంకటేశ్వర్లు, మాజీ కౌన్సిలర్ కోడిగుడ్ల వెంకటసుబ్బయ్య, దాసరి శీను, మాజీ మార్కెట్ డైరెక్టర్ నాగం సుబ్బారెడ్డి, వీరనారాయణరెడ్డి, ఏసీ సుబ్బారెడ్డి, మాజీ సర్పంచ్ రఘురాం రెడ్డి, చెన్నయ్య, బాబ్జి, రుద్రవరం రాము, రాఘవ, దాదయాత్, నాయబ్, సాయి నారాయణ రెడ్డి , నాగిరెడ్డి శ్రీకాంత్ రెడ్డి,పలు ప్రజాప్రతినిధులు పార్టీ కార్యకర్తలు అభిమానులు మహిళలు తదితరులు పాల్గొన్నారు

# ఎంజీఎంలో పనిచేయని ఫ్రీజర్లు...

వరంగల్, మే 2: వరంగల్ ఎంజీఎం హాస్పిటల్ లోని మార్చురీలో ఫ్రీజర్లు పనిచేయడం లేదు. చల్లదనం కరవై.. ఎండల తీవ్రతకు అందులో ఉంచిన మృతదేహాలు కుళ్లిపోతున్నాయి. మార్చురీలో పనిచేసే వారి అవస్థ చెప్పనవసరం లేదు. దుర్వాసనకు మార్చురీ బయట ఉన్నవారు సైతం ముక్కుమూసుకోవాల్సిన దుస్థితి నెలకొంది. ఉమ్మడి వరంగల్ జిల్లాతో పాటు పొరుగు జిల్లాలు, రాష్ట్రాలకు చెందిన వారికి ఇక్కడి మార్చురీలోనే శవపరీక్షలు చేస్తారు.

ప్రతిరోజూ ఎంజీఎం ఆసు పత్రికి 6 నుంచి 10 వరకు మృతదేహాలు శవపరీక్ష కోసం తీసువస్తుంటారు. ఇలా రాత్రివేళ చనిపోయిన వారి మృతదేహాలను మరుసటిరోజు శవపరీక్ష చేసే వరకు మార్చురీ ఫ్రీజర్లలో నిల్వ చేస్తారు. మార్చురీలో శవాలు నిల్వచేసిన ఫ్రీజర్లు, ఇవి పని చేయకపోవడంతో వాటి తలుపులు తెరిచి ఉంచుతున్నారు సిబ్బంది.ప్రస్తుతం మార్చురీలో నాలుగు ఫ్రీజర్లు ఉండగా, అందులో మూడు శవాలు నిల్వ చేయగలిగినది ఒకటి. నాలుగు శవాలు పట్టేది ఒకటి. రెండు చొప్పున శవాలను నిల్వచేసే రెండు ఫ్రీజర్లు ఉన్నాయి. ప్రస్తుతం 45 డిగ్రీల పైన వేసవి ఉష్ణోగ్రతలు నమోదవుతుండగా.. ఫ్రీజర్లు పనిచేయక పోవడంతో రాత్రివేళ అందులో ఉంచిన మృతదేహాలు ఉదయం వరకు కుళ్లిపోయి దుర్గంధం వస్తోంది. దీంతో పరిసర ప్రాంతాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.రైల్వే ప్రమాదాల్లో గుర్తుతెలియని మృతదేహాల పరిస్థితి మరీ దారుణం.. పోలీసులు మూడురోజుల లుక్ అవుట్ నోటీసులు ఇచ్చినా ఎవరూ రానప్పుడు.. గుర్తుతెలియని శవాలను స్థానిక గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ సిబ్బందికి అప్పగించి ఖననం చేయిస్తారు. అప్పటి వరకు మార్చూరిలో ఉండాల్సిందే. ఈ కష్టాలన్ని తీరాలంటే ప్రభుత్వం మంజూరు చేసిన రూ. 85 లక్షలతో మార్చురిని పునరుద్దారించాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

# సెల్ ఫోన్ లు చోరీ చేసి.. సుడాన్ లో అమ్మకాలు

హైదరాబాద్, మే 2: బిజీగా ఉన్న ప్రాంతాన్ని చూసుకుంటారు. అంతకుముందే అక్కడ రెక్కి నిర్వహిస్తారు. ఎవరైనా అమాయకంగా కనిపిస్తే చాలు.. వెంటనే అతని వద్దకు వెళ్తారు. “అన్నా ఈ దారి ఎటు వెళుతుంది అని అడుగుతారు.. ఆ ప్రశ్నకు సమాధానం చెప్పే లోగానే సమయం ఎంతవుతోందనే ప్రశ్న ను సంధిస్తారు. చేతికి ఉన్న వాచి చూసి సమయం చెప్పేలోగానే.. జేబులో ఉన్న సెల్ ఫోన్ చోరీ చేసి పరారవుతారు. పోలీసులకు ఫిర్యాదు చేసేంత సమయం లోనే చోరీ చేసిన ఫోన్ ను నామరూపాలు లేకుండా చేస్తారు. ఇలా చోరీ చేసిన ఫోన్లన్నింటినీ ఇతర దేశాలకు సరఫరా చేస్తారు. చదువుతుంటే భయం కలుగుతున్నది కదూ.. ఈ కేసు దర్యాప్తు చేసిన పోలీసులకు కూడా సేమ్ అదే ఫీలింగ్ కలిగింది.మన దేశంలో వివిధ ప్రాంతాల్లో ముఖ్యంగా హైదరాబాదులో సెల్ ఫోన్లు చోరీ చేసి, ఇతర దేశాలకు తరలించే ముఠాను పోలీసులు పట్టుకున్నారు. నిందితుల నుంచి 1.75 కోట్ల విలువైన 703 సెల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు.. ఈ నిందితుల్లో కొందరు సూడాన్ దేశానికి చెందినవారు. వీరు మరికొందరితో కలిసి ఒక ముఠాగా మారారు. నిరుద్యోగులను లక్ష్యంగా చేసుకొని.. ఈ దొంగతనాలకు పాల్పడుతున్నారు. ఈ ముఠా సభ్యులు రాత్రి సమయంలో రోడ్లపై వెళ్లే వారిని లక్ష్యంగా చేసుకొని సెల్ ఫోన్లను చోరీ చేస్తున్నారు. “ఈ టైంలో బస్సు వస్తుందా? ఈ దారి ఎక్కడికి వెళ్తుంది? టైం ఎంత అవుతున్నది? కొంచెం ఈ అడ్రస్ చెప్తారా? ఫలానా ప్రాంతానికి వెళ్లాలంటే ఈ దారి మీదుగా సాధ్యమవుతుందా” అనే ప్రశ్నలు వేస్తూ.. వారితో మాటలు కలుపుతూ.. సెల్ ఫోన్లు చోరీ చేస్తున్నారు. అయితే సుడాన్ ముఠా చేతిలో ఫోన్లు పోగొట్టుకున్న బాధితులు మొత్తం పోలీసులకు ఫిర్యాదు చేశారు. హైదరాబాద్ నగర పరిధిలో పలు పోలీస్ స్టేషన్లలో ఇలాంటి కేసులు ఇటీవల పెరిగిన నేపథ్యంలో.. పోలీసులు దీనిని సవాల్ గా తీసుకున్నారు. చోరీ అవుతున్న సెల్ ఫోన్ల ప్యాట్రన్ ను పోలీసులు జాగ్రత్తగా పరిశీలించారు. దీని వెనుక పెద్ద ముఠా ఉందని గుర్తించారు. దీంతో రాత్రి సమయంలో.. పోలీసులు నిఘా పెట్టారు. అలా 12మంది హైదరాబాద్ వాసులు, ఐదుగురు సూడాన్ దేశానికి చెందిన వారని పోలీసులు అరెస్టు చేశారు.వాస్తవానికి నిందితులు ఒక ముఠాగా ఏర్పడి సెల్ ఫోన్లను చోరీ చేస్తున్నారు. సముద్ర మార్గం ద్వారా సూడాన్ దేశానికి తరలిస్తున్నారు. మరికొన్ని ఫోన్లను జగదీష్ మార్కెట్లో విక్రయిస్తున్నారు. దెబ్బతిన్న ఫోన్ లను డిస్మాంటిల్ చేస్తున్నారు. అయితే ఈ ఫోన్లను విక్రయించేందుకు హైదరాబాదు జగదీష్ మార్కెట్లో ఓ వ్యక్తి ఏకంగా ఒక కౌంటరే ఏర్పాటు చేసినట్టు పోలీసుల విచారణలో తేలింది. నిందితులు తాము చోరీ చేసిన ఫోన్లను ఈ మార్కెట్ కు తీసుకొస్తున్నారు. ఇక్కడ ఆ ఫోన్లో డేటా మొత్తం తొలగించి.. వాటిని సుడాన్ దేశం తరలిస్తున్నారు. విమాన మార్గంలో తనిఖీలు ఎక్కువ కాబట్టి.. సముద్ర మార్గంలో ఆ దేశానికి పంపిస్తున్నారు. కాగా, పోలీసులు నిందితులను అరెస్టు చేసి 1.75 కోట్ల విలువైన 703 ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. నిందితులు హైదరాబాదులో మాత్రమేనా? దేశంలో మరో ప్రాంతంలో ఏమైనా చోరీలు చేశారా? అనే కోణాలలో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు

# చేవెళ్లలో సినీ సాహితికి గ్లాసు...

హైదరాబాద్: ఉభయ తెలుగు రాష్ట్రాల్లో ఎన్నికల వేడి రాజుకుంది. భానుడు భగ భగ మండుతున్నప్పటికీ, అభ్యర్థులు జోరుగా ప్రచారం కొనసాగిస్తున్నారు. ఊరూ వాడా తిరుగుతూ ఓటర్లను ప్రసన్నం చేసుకునే పనిలో పడ్డారు. తెలంగాణతో పాటు ఆంధ్ర ప్రదేశ్ లోనూ పలువురు సినీ తారలు ఎన్నికల బరిలో నిలిచారు. అసెంబ్లీతో పాటు పార్లమెంట్ అభ్యర్థులుగా పోటీ చేస్తున్నారు. పవర్ స్టార్ పవన్ కల్యాణ్, నటసింహం నందమూరి బాలకృష్ణ, నటి రోజా ఎన్నికల సంగ్రామంలోకి దిగారు. ఈ ముగ్గురు అసెంబ్లీ అభ్యర్థులుగా పోటీకి దిగారు. ఇక తెలంగాణలోనూ ఓ సినీ నటి లోక్ సభ ఎన్నికల బరిలో నిలిచింది. ఆమె మరెరో కాదు నటి సాహితీ దాసరి. 'మా ఊరి పొలిమెర', 'పొలిమెర 2' సినిమాల్లో కీలక పాత్ర పోషించింది సాహితీ దాసరి. ఈ ముద్దుగుమ్మ ఇప్పుడు చేవెళ్ల ఎంపీ అభ్యర్థిగా బరిలోకి దిగింది. ఇండిపెండెంట్ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేసింది. ఆమె నామినేషన్ ను ఎన్నికల అధికారులు యాక్సెప్ట్ చేశారు. 29 ఏండ్ల సాహితీకి గాజు గ్లాస్ గుర్తును కేటాయించారు. ఈ విషయాన్ని సాహితి సోషల్ మీడియా వేదికగా వెల్లడించింది. తనకు ఈసీ గాజు గ్లాస్ కేటాయించినట్లు వెల్లడించింది. అందరూ తనకు ఓటు వేయాలని విజ్ఞప్తి చేసింది. అయితే, గాజు గ్లాస్ సింబల్ ను చూసి చాలా మంది కన్ఫ్యూజ్ అవుతున్నారు. ఆమె జనసేన నుంచి బరిలోకి దిగుతున్నారా? అని అపోహపడుతున్నారు. అయితే, తాను ఇండిపెండెంట్ అభ్యర్థిగానే బరిలోకి దిగినట్లు తెలిపింది సాహితీ. ఈ గాజు గ్లాస్ గుర్తు ఆమెకు కలిసి వచ్చే అవకాశం ఉందని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. జనసేన కార్యకర్తలు కూడా తనకు ఓటు వేసే ఛాన్స్ ఉందంటున్నారు. చేవెళ్ల పార్లమెంట్ నియోజకవర్గంలో ఆయా పార్టీల నుంచి బలమైన అభ్యర్థులు బరిలో ఉన్నారు. బీజేపీ నుంచి కొండా విశ్వేశ్వర్ రెడ్డి పోటీలో ఉండగా, కాంగ్రెస్ నుంచి రంజిత్ రెడ్డి బరిలోకి దిగారు. బీఆర్ఎస్ నుంచి కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ పోటీకి దిగారు. వీరితో సాహితీ దాసరి పోటీ పడటం విశేషం. అత్యంత బలమైన అభ్యర్థుల మధ్య ఆమెకు ఎన్ని ఓట్లు పడే అవకాశం ఉంది? అనేది ఆసక్తికరంగా మారిందితొలుత షార్ట్ ఫిలిమ్స్ తో మంచి గుర్తింపు తెచ్చుకున్నది సాహితీ దాసరి.

అనంతరం ప్రదీప్ 'పెళ్లి చూపులు' షోతో బాగా క్రేజ్ సంపాదించుకుంది. ఆ తర్వాత నెమ్మదిగా సినిమా పరిశ్రమలోకి అడుగు పెట్టింది. 'మా ఊరి పొలిమేర', 'పొలిమేర 2', 'ఎక్స్ట్రా ఆర్డినరీ మ్యాన్', 'సర్కారు నౌకరి', 'స్టూడెంట్ ఆఫ్ ది ఇయర్' సినిమాల్లో నటించింది. ప్రస్తుతం 'కంచు కనకమాలక్ష్మి' సహా పలు సినిమాల్లో నటిస్తోంది.

# లేడీ డాన్... మహాముదురు

హైదరాబాద్, మే2 : పైకేమో సాంప్రదాయిని. లోపల మాత్రం యవ్వారం వేరే ఉంది. ఈజీ మనీకి అలవాటుపడిన ఓ కేలేడీ డాన్.. ఏకంగా ఇంట్లోనే జూదం దుకాణం ఓపెన్ చేసింది. వ్యాపారస్తులను టార్గెట్ చేసి వారిని గేమింగ్‌లోకి దింపుతోంది. పక్కా సమాచారం అందుకున్న హైదరాబాద్ పోలీసులు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు ఓ వ్యాపారవేత్త ఫిర్యాదుతో లేడీ డాన్ గుట్టురట్టయింది. ఖాజాగూడలో గుట్టుగా గేమింగ్ స్థావరాన్ని ఏర్పాటు చేసి.. డబ్బులు సంపాదిస్తోన్న మాధవీలత దందాకు పోలీసులు చెక్ పెట్టారు. మూడు ముక్కలాటలో లక్షలు పోగొట్టుకున్న మాధవీలత బాధితుల జాబితా పెద్దగానే ఉంటుందని అనుమానిస్తున్నారు.

పక్కా సమాచారంతో మరీ ప్లాన్ చేసి ఛేజ్ చేశారు సైబరాబాద్ పోలీసులు.ఈజీ మనీకి అలవాటు పడి వ్యాపారస్తులను ఆటాడిస్తోన్న లేడీ డాన్ గుట్టురట్టయింది. వ్యాపా~స్తులను టార్గెట్ చేసివారిని గేమింగ్‌లోకి దింపుతోన్న లేడీ డాన్‌ను హైదరాబాద్ మహానగరంలోని మాదాపూర్‌టీమ్ రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. కమ్మంపాటి మాధవీలత బడావ్యాపారులకు వల వేసి వారిని గేమింగ్‌లోకి దింపుతోంది. రాయదుర్గం పీఎస్ పరిధి లోని ఖాజాగూడలో గుట్టుగా ఈ గేమింగ్ స్థావరాన్ని ఏర్పాటుచేసింది. గత కొంత కాలంగా ఈ దందా నడుస్తోందివివిధ ప్రాంతాల నుంచి ఫంటర్స్ ను పిలిపించి పెద్ద ఎత్తున గేమింగ్ నిర్వహిస్తోంది. ఉదయం నుంచి సాయంత్రం వరకు సాగుతున్న మూడు ముక్కలాటలో ప్రతి ఆటకు వెయ్యి చొప్పున ఫీజు వసూలు చేస్తోంది. ప్రతీ రోజూ 100 నుంచి 150కిపైగా గేములు నిర్వహించిపెద్ద ఎత్తున డబ్బులు సంపాది స్తోంది. వారికి ఇంట్లోనే మద్యం కూడా సరఫరా చేసస్తూ అసాంఘిక కార్యకల పాలకు పాల్పడు తోంది.పలువురు బడాబాబులు గేమింగ్‌లో లక్షలు నష్టపోయారని తెలిసింది. ఇందుకు సంబంధించి మరిన్ని కేసులు కూడా పెరిగే అవ కాశం ఉంది.ఓ వ్యాపారవేత్త ఫిర్యాదు తో ఈ లేడీ డాన్ నిర్వాకం వెలుగులోకి వచ్చింది. మాదాపూర్ టీమ్ ఖాజాగూడ లోని గేమింగ్ స్థావ రంపై దాడి చేశారు.ఈ దాడుల్లో భారీగా నగదు, మొబైల్స్,ప్లేయింగ్ కార్డ్స్ పోలీసులు సీజ్ చేశారు. మాధవీలతతో పాటు 9 మందిని అరెస్ట్ చేసి వారిపై గేమింగ్ యాక్ట్ కింద కేసులు నమోదు చేశారు.

# విద్యార్థులపై ఉయ్యూరు లిటిల్ ఫ్లవర్ స్కూల్

## అధ్యాపకుల దాష్టికం

**తెలుగులో మాట్లాడిందని కంటి చూపు కోల్పోయే విధంగా దండించిన టీచర్లు**

**పోలీసులు ఆశ్రయించిన విద్యార్థిని పేరెంట్స్ ..**

**ఆలస్యంగా వెలుగు చూసిన ఘటన**

ఉయ్యూరు మండలం ఉయ్యూరు పట్నంలోని కాటు రోడ్ లో గల లిటిల్ ఫ్లవర్ స్కూల్లో శీలం రెజీనా అనే చిన్నారి మూడో తరగతి చదువుతుంది. స్కూల్ యాజమాన్యం ఏర్పాటు చేసిన పేరెంట్స్ మీటింగ్ కు రెజీనా అమ్మమ్మ మిరపల పార్వతి స్కూల్లో ఫ్యాకల్టీ సరిగా లేదని విద్యా బోధన కూడా సరైన రీతిలో లేదంటూ కంప్లైంట్ చేయడంతో పాఠశాలలోని అధ్యాపకులు రెజీనా పైన కక్ష పెంచుకున్నారు. అప్పటినుండి రెజీనాను సాక్సులు వేసుకు రాలేదని, జడకు రిబ్బన్లు కట్టుకు రాలేదని ఇలా రకరకాల కారణాలతో కొట్టేవారు. ఇదే క్రమంలో ఒకరోజు తెలుగులో మాట్లాడిందని స్కూల్ అధ్యాపకురాలు గౌతమి రెజీనాను విచక్షణ రహితంగా కొట్టింది. రెజీనాకు కంటి పైన తీవ్రమైన గాయమైంది. టీచర్ కొట్టడం వల్ల గాయమైందనే విషయాన్ని రెజీనా ఇంట్లో చెప్పలేదు. రెజీనాను ట్రీట్మెంట్ కోసం హాస్పటల్ తీసుకువెళ్లగా డాక్టర్లు ఆమె కంటి పైన బలంగా తగలడం వల్ల కంటిలో సమస్య వచ్చి చూపు మందగించిందని తేల్చి చెప్పారు. ఇదే విషయాన్ని అమ్మమ్మ శివ పార్వతి రెజీనాను అడగగా ఈ విషయం ఇంట్లో చెబితే చంపేస్తానంటూ గౌతమి టీచర్ బెదిరించింది అంటూ భయపడుతూ చెప్పింది. వెంటనే రెజీనా అమ్మమ్మ శివ పార్వతి ఈ విషయాన్ని లిటిల్ ఫ్లవర్ స్కూల్ యాజమాన్యం దృష్టికి తీసుకువెళ్లి ప్రశ్నించగా వారు నిర్లక్ష్య ధోరణితో వ్యవహరించి ఇష్టమైతే చదివించండి లేకపోతే తీసుకెళ్లిపోండి మేమింతే అని సమాధానం చెప్పారు. దీంతో శివపార్వతి పోలీసులను ఆశ్రయించి చిన్నారి పైన దాడి చేసిన గౌతమి దానికి సహకరించిన స్కూల్ యాజమాన్యం పైన చర్యలు తీసుకోవాలని కేసు నమోదు చేశారు. తమకు ఎక్కడ సరైన న్యాయం జరగకపోవడంతో శివపార్వతి మీడియాను ఆశ్రయించారు. చిన్నారి కంటి పైన కొట్టి ఆమె కంటి చూపు కోల్పోతుందన్న నిర్లక్ష్యంగా వ్యవహరించిన స్కూల్ యాజమాన్యం పైన చర్యలు తీసుకోవాలని డాక్టర్లు ఇప్పటికే రెండుసార్లు చికిత్స అందించారని ఆపరేషన్ చేయాలని సూచించారని అయినా రెజీనా కంటిచూపు ఎంత మేర మెరుగవుతుందో తెలియడం లేదంటూ ఆవేదన చెందింది.

# మాడు పగిలే ఎండలు

హైదరాబాద్, మే 2: మే నెల వచ్చేసింది. మాడు పగిలిపోతోంది.. బయటికెళ్తే ఎండ, వేడి మూమూలుగా లేవు..! అప్పుడే రికార్డు స్థాయిలో ఉష్ణోగ్రతలు భారీగా నమోదవుతున్నాయి. నిప్పుల కొలిమిలా మండుతున్న ఎండల ధాటికి ప్రజలు ఇంట్లో నుంచి బయటకు రావాలంటే జంకుతున్నారు. వడగాలులు, ఉక్కపోత ఠారెత్తిస్తున్నాయ్. పలుచోట్ల 45 డిగ్రీలు దాటి ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. రాయలసీమ, ఉత్తర తెలంగాణలో ఎండ తీవ్రత గరిష్ఠ స్థాయికి చేరింది. అయితే మరో 4 రోజులపాటు ఎండలు మరింత పెరగే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించింది. చాలా ప్రాంతాల్లో ఉష్ణోగ్రతలు పెరగడంతోపాటు.. తీవ్ర వడగాలులు వీచే అవకాశముంది. తెలంగాణలో మరో నాలుగు రోజులపాటు వడగాలులు తప్పవని, ఎండల తీవ్రత కూడా పెరిగే అవకాశముందని పేర్కొంది. హైదరాబాద్‌లో పెరిగిన ఎండతీవ్రత నేపథ్యంలో ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది. ఆంధ్రప్రదేశ్‌లో సైతం ఎండలు మండుతున్నాయి. చాలా జిల్లాల్లో ఉష్ణోగ్రతలు సాధారణం కంటే.. ఎక్కువగా నమోదవుతున్నాయి. ఈ నేపథ్యంలో వాతావరణశాఖ అలర్ట్ జారీ చేసింది. శ్రీకాకుళం, విజయనగరం, పార్వతీపురం, అల్లూరి, ఏలూరు, కృష్ణ, ఎన్టీఆర్, గుంటూరు, పల్నాడు, ప్రకాశం, ఝాఖాఖీ నెల్లూరు, కర్నూలు, నంద్యాల, కడప, తిరుపతి జిల్లాల్లో 45 నుంచి 47 డిగ్రీల వరకు ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశముందని అంచనా వేసింది. అటు కాకినాడ, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి, అనంతపురం, అన్నమయ్య, చిత్తూరు, బాపట్ల జిల్లాల్లో 44 నుంచి 45 డిగ్రీల వరకు ఉష్ణోగ్రతలు నమోదు అవుతాయి. తెలంగాణ, ఏపీ అనే కాదు.. దేశంలోని చాలా ప్రాంతాలు నిప్పుల కొలిమిలా మారిపోయాయి. అనేక ప్రాంతాల్లో ఉష్ణోగ్రత 45డిగ్రీల మార్కును దాటి.. ఎక్కువగా నమోదవుతున్నాయి. గత ఏడాది నమోదైన రికార్డులను బద్దలు కొడుతూ వేసవిలో దేశం భగభగ మండిపోతోంది. ఈ వేడి వాతావరణానికి కారణం కాలుష్యం, తత్ఫలితంగా జరుగుతున్న వాతావరణ మార్పులు అని నిపుణులంతా చెప్పే సమాధానం..

**సమ్మర్ హీట్.. ఎలక్షన్ హీట్..**

మొత్తంగా.. ఆంధ్రా, తెలంగాణల్లో సమ్మర్ హీట్.. ఎలక్షన్ హీట్.. రెండూ ఓ రేంజ్‌లో ఉన్నాయ్.. ఇటు చూస్తే ఎలక్షన్లు.. ఇంట్లో కూర్చుంటే ఓట్లు పడవ్.. అటు చూస్తే మండే ఎండలు.. బయటికెళ్తే మంటెక్కిపోతోంది.. ఈ పరిస్థితుల్లో అభ్యర్థులు, కార్యకర్తలు, బహిరంగసభలకు వచ్చే జనాలు ఎవరికి వారు జాగ్రత్తలు తీసుకోవాల్సిన పరిస్థితి కనిపిస్తోంది.

# గెలుస్తే కేంద్రమంత్రినవుతా..ప్రత్యేక హోదా సాధిస్తా

బద్వేల్: బద్వేల్ నియోజక వర్గం, పోరు మామిళ్ల మండలాల్లో బహిరంగ సభ వైఎస్ షర్మిలా రెడ్డి మాట్లాడారు. కడప ఎంపీగా అనాడు వైఎస్సార్ కూడా పని చేశాడు. వైఎస్ వివేకా సైతం ఎంపీగా గెలిచాడు. వైఎస్ వివేకా ను హత్య చేయించిన వ్యక్తి అవినాష్ రెడ్డి. హత్య జరిగినప్పుడు మాక్కూడా ఈ విషయం తెలియదు. సిబిఐ ఆధారాలు చూపించిన తర్వాత నమ్మాల్సి వచ్చింది. అన్ని ఆధారాలు అవినాష్ రెడ్డి హత్య చేశాడు అని చెప్తున్నాయి. 40కోట్ల డీల్ మాట్లాడి హత్యకు ప్లాన్ చేశారని అన్నారు. మొబైల్ రికార్డ్స్, గూగుల్ లోకేషన్ లు అన్ని అవినాష్ వైపు చూపించాయి. అన్ని ఆధారాలు ఉన్నా అవినాష్ రెడ్డిని కాపాడుతున్నాడు. అవినాష్ రెడ్డికి అరెస్ట్ కాకుండా కర్ఫ్యూ సృష్టించారు. సిబిఐ కి సహకరించకుండా అవినాష్ రెడ్డిని అరెస్టు కాకుండా చూశారు. ఇది అన్యాయం,అధర్మం. నా గుండెలో దమ్ముంది. న్యాయం కోసమే ఎంపీగా పోటీ చేస్తున్న మళ్ళీ నిందితుడికి ఎంపీ సీట్ ఇవ్వడం అన్యాయం. అన్యాయాన్ని ఎదురించడానికే పోటీ. మీరు న్యాయం వైపు ఉంటారా ? అన్యాయం వైపు ఉంటారా ? కడప గడ్డ ప్రజలు ఆలోచన చేయాలి. నేను పుట్టింది ఇక్కడే...ఇది నా గడ్డ. ఇక్కడే ఉంట..ప్రజలు సేవ చేస్తా. కడప ఎంపీ గా గెలిపిస్తే ..కేంద్రంలో మంత్రిని కూడా అవుతా. ప్రత్యేక హోదా సాదించుకొని వస్తా. వైఎస్సార్ హయాంలో వ్యవసాయం పండుగ. నేడు రాష్ట్రంలో అప్పు లేని రైతు ఎక్కడ లేదు . పంట నష్టపరిహారం అని మోసం చేశాడు. ధరల స్థిరీకరణ నిధి అని మోసం చేశాడు. నిరుద్యోగ బిడ్డలను దారుణంగా మోసం చేశాడు. 2.35లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తా అన్నాడు.. అధికారం అనుభవించి ఒక్క ఉద్యోగం భర్తీ చేయలేదు. ఇవ్వాళ్టి కి రాష్ట్రంలో 2.25 లక్షల ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయని అన్నారు.

# కాంగ్రెస్ లో చేరిన మందమర్రి సింగిల్ విండో చైర్మన్ డిసిసిబి డైరెక్టర్ సాల్వాజీ ప్రభాకర్ రావు

మందమర్రి: మందమర్రి సింగిల్ విండో చైర్మన్ డిసిసిబి డైరెక్టర్ సాల్వాజీ ప్రభాకర్ రావు బీఆర్ఎస్ కు రాజీనామా చేసి ఈరోజు చెన్నూరు శాసనసభ్యులు వివేక్ వెంకటస్వామి ద్వారా కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ద్వారానే పేద ప్రజలకు సంక్షేమ పథకాలు అందుతాయని కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన 6 గ్యారంటీ పథకాలు ప్రజలకు మేలు చేస్తాయని అలాగే కాకా కుటుంబం నిరంతరం సేవ చేయడమే వారి లక్ష్యం అని వారు అధికారంలో ఉన్న లేకున్నా పేద ప్రజలకు విశాఖ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా వాటర్ సప్లై అలాగే ట్యాంకర్లు మోటర్లు స్కూల్ బెంచీలు ఇలా ఎన్నో కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని వారి తనయుడు చెన్నూరు శాసనసభ్యులు వివేక్ వెంకటస్వామి గారు ఎమ్మెల్యే అయినాక చెన్నూరు నియోజకవర్గం అభివృద్ధి పదంలోకి దూసుకెళ్తుందని అలాగే వారి తనయుడు గడ్డం వంశీకృష్ణ గారు పెద్దపల్లి పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థిగా భారీ మెజార్టీతో ప్రజలు గెలిపిస్తారని ఈ సందర్భంగా తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు నోముల ఉపేందర్ గౌడ్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు సోతుకు సుదర్శన్ బత్తుల రమేష్ మండ భాస్కర్ ఎస్సీ సెల్ పట్టణ అధ్యక్షులు నెరువట్ల శ్రీనివాస్ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు గడ్డం రజిని మైనార్టీ పట్టణ అధ్యక్షులు ఎండి జమీల్ గోగుల రాజయ్య సట్ల రవీందర్ రాచర్ల రవికుమార్ ఎండి సుకుర్ యువజన కాంగ్రెస్ నాయకులు సజ్జు కనకంరాజు వద్దూరు సునీల్ కుమార్ విజయ్ మహిళా నాయకురాల్ రాధా స్రవంతి ఆలం శంకరు మంకు రమేష్ కదలి శ్రీనివాసరావు పిండి ఐలయ్య రమేష్ రాజు క్రాంతి కిషోర్ తదితరులు పాల్గొన్నారు

# జోరుగా మైకుల హోరు...

## పతాకస్థాయికి చేరిన ప్రచారం

వరంగల్, మే 2 : 13న జరగనున్న పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో.....ప్రధాన రాజకీయ పార్టీలు దూకుడు పెంచాయి. అన్ని పార్టీలు ప్రచారంలో ఆరాటం, ఆర్భాటం , పోరాటం ప్రదర్శిస్తున్నాయి. ప్రచారానికి తమ స్టార్ క్యాంపెయినర్లను బరిలోకి దింపుతున్నారు. జాతీయ పార్టీలైన కాంగ్రెస్, బీజేపీ.....ఇతర రాష్ట్రాలకు చెందిన ముఖ్యమంత్రులు, మంత్రులు, జాతీయ స్థాయిలో మంచి గుర్తింపు ఉన్న నేతలను ప్రచారాలకు దింపుతున్నాయి. ఇక బీఆర్ఎస్ పార్టీ విషయానికి వస్తే ఆ పార్టీ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ బస్సు యాత్రకు శ్రీకారం చుట్టారు. ఆయనతో పాటు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి హరీష్ రావు సైతం జిల్లాలో పర్యటిస్తూ.... పార్టీ ఎన్నికల ప్రచారంలో పాల్పంచుకుంటున్నారు. ఇప్పటికే వరంగల్ జిల్లాలో కేటీఆర్ పర్యటన పూర్తి చేయగా..... పాలకుర్తి నియోజకవర్గంలో జరిగిన ఎన్నికల ప్రచారంలో అంతకుముందు వరంగల్ లోక్ సభ నియోజకవర్గ ముఖ్య నేతలతో మాజీ మంత్రి హరీష్ రావు సమావేశం అయ్యారుహనుమకొండలోని కెప్టెన్ లక్ష్మీ కాంతరావు నివాసంలో బస చేయనున్నారు పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా వారం రోజుల వ్యవధిలోనే వరంగల్ పార్లమెంటరీ పరిధిలో కాంగ్రెస్ పార్టీ రెండో బహిరంగ సభ నిర్వహిస్తుంది. ఇప్పటి వరకు ఒకే లోక్ సభ నియోజకవర్గ పరిధిలో రెండు బహిరంగ సభలు జరగలేదు. అయితే వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గాన్ని సీఎం రేవంత్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా తీసుకున్నారట. అందులో భాగంగానే ఈనెల 30వ తేదీన రేగొండ మండల కేంద్రంలో నిర్వహించబోయే భారీ బహిరంగ సభకు సీఎం రేవంత్ రెడ్డి ముఖ్య అతిథిగా వస్తున్నారు. ఈ నేపథ్యంలో శనివారం భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అందుకు సంబంధించిన ఏర్పాట్లను పర్యవేక్షించారు. మరోవైపు వరంగల్ లోక్ సభ నియోజకవర్గ బీజేపీ అభ్యర్థి ఆరూరి రమేష్ ను గెలిపించాలని కోరుతూ..... మే 3న హనుమకొండ జిల్లా కాజీపేట మండలం మడికొండ శివారులో ఏర్పాటు చేస్తున్న భారీ బహిరంగ సభకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ హాజరు కానున్నారు. ఇప్పటికే ఆయన పర్యటన షెడ్యూల్ ఖరారు కాగా...... అందుకు సంబంధించిన ఏర్పాట్లను రాష్ట్ర బీజేపీ నేతలు పర్యవేక్షిస్తున్నారు. నరేంద్ర మోదీతో పాటు జాతీయస్థాయి నేతలు సైతం పెద్ద సంఖ్యలో పాల్గొంటారని సమాచారం.

వరంగల్ సెగ్మెంట్ పై బీజేపీఆశలు పెట్టుకుంది. ఆరూరి రమేష్ నామినేషన్ కు ఉత్తర్ ప్రదేశ్ సీఎం పుష్కర్ సింగ్ హాజరయ్యారు. ఇక నామినేషన్ల ఉపసంహరణ గడువు ఈనెల 29తో ముగియనుంది. దీంతో ఫైనల్ గా ఎంత మంది అభ్యర్థులు బరిలో నిలుస్తారు? ఒక్కో సెగ్మెంట్ కు ఎంత మంది ఫైనల్ గా పోటీ పడుతున్నారు అనేది రేపటితో క్లారిటీ రానుంది. మొత్తానికి సరిగ్గా 10 రోజుల పాటు ఎన్నికల ప్రచారం రాష్ట్రంలో జోరుగా సాగనుంది.

# త్రిముఖ పోటీలో నిలిచేదిఎవరు...?



కరీంనగర్, మే 2: కరీంనగర్ లోక్ సభ స్థానానికి ఈసారి త్రిముఖ పోటీ నెలకొంది. బీజేపీ, కాంగ్రెస్, బీఆర్ఎస్ అభ్యర్థులు హోరాహోరీగా ప్రచారాలు చేస్తున్నారు. కరీంనగర్ స్థానానికి ఈసారి 28 మంది బరిలో నిలిచారు. ఉద్యమాల పురిటి గడ్డ... తెలంగాణ పోరాటానికి ఆజ్యం పోసిన అడ్డా...ఐదేళ్లలో మూడుసార్లు కేసీఆర్ ను ఎంపీగా ఎన్నుకున్న లోక్ సభ నియోజకవర్గం కరీంనగర్. రానున్న ఎన్నికల నేపథ్యంలో ఇప్పుడు హాట్ టాపిక్ గా మారింది. సిట్టింగ్ ఎంపీగా బీజేపీకి చెందిన బండి సంజయ్ ఉండగా ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్, బీఆర్ఎస్ స్వల్ప ఓట్ల తేడాతో చెరికొన్ని స్థానాలు గెలుచుకుని పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో బీజేపీకి స్థానం లేకుండా చేశాయి. మే 13న జరిగే పార్లమెంట్ ఎన్నికల్లో త్రిముఖ పోటీ నెలకొంది. కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్ మూడు పార్టీలు నువ్వా నేనా అన్నట్లు తలపడనున్నాయి. తాజా రాజకీయాలు రక్తికట్టిస్తున్నాయి. ఎత్తుకు పైఎత్తులతో దూకుడు పెంచిన రాజకీయ పార్టీల వ్యూహాత్మకంగా వ్యవహరిస్తున్నాయి. మరి ఓటర్ల తీర్పు ఎలా ఉండబోతుంది?.

ఉత్తర తెలంగాణకు మూలకేంద్రం.. రాజకీయ చైతన్యానికి నిలువెత్తు సాక్ష్యం కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గం. రాజకీయంగా కీ రోల్ పోషించే కరీంనగర్ లో ప్రజలు పరిస్థితులకు అనుగుణంగా తీర్పు ఇస్తారు. తెలంగాణ ఉద్యమ సమయంలో గులాబీ దళపతి కేసీఆర్ ను ఐదేళ్లలో మూడుసార్లు ఎంపీగా ఎన్నుకున్న ప్రజలు, ప్రతి ఎన్నికల్లో తమ ప్రత్యేకతను చాటుకుంటున్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో గెలుపు ఓటములతో సంబంధం లేకుండా పార్లమెంట్ విషయానికొచ్చేసరికి అనుకున్న వ్యక్తికి అప్రతిహతంగా విజయాన్ని కట్టబెట్టి ఢిల్లీకి పంపించిన సందర్భాలున్నాయి. మే 13న జరిగే పార్లమెంట్ ఎన్నికల్లో 28 మంది అభ్యర్థులు పోటీ చేస్తుండగా ప్రధాన పార్టీలు బీజేపీ నుంచి సిట్టింగ్ ఎంపీ బండి సంజయ్, బీఆర్ఎస్ నుంచి మాజీ ఎంపీ బోయినిపల్లి వినోద్ కుమార్, కాంగ్రెస్ నుంచి మాజీ ఎమ్మెల్యే వెలిచాల జగపతిరావు తనయుడు రాజేందర్ రావు బరిలో నిలిచి సత్తా చాటేందుకు శక్తియుక్తులను ప్రదర్శిస్తున్నారు. ఐదు జిల్లాల్లో విస్తరించిన కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గం సెంటర్ ఆఫ్ అట్రాక్షన్ గా నిలుస్తుంది. కరీంనగర్ జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, సిద్దిపేట, హన్మకొండ జిల్లాల పరిధిలో ఏడు అసెంబ్లీ నియోజకవర్గాలతో ఏర్పడిన ఈ పార్లమెంట్ నియోజకవర్గం రాజకీయంగా ప్రాధాన్యతను సంతరించుకుంది. పార్లమెంట్ నియోజకవర్గం ఏర్పడినప్పటి నుంచి ఇప్పటి వరకు 19 సార్లు ఎన్నికలు జరుగగా 9 సార్లు కాంగ్రెస్, ఉపఎన్నికలతో కలిపి నాలుగు సార్లు బీఆర్ఎస్, మూడు సార్లు బీజేపీ, ఒకసారి టీడీపీ, మరోసారి తెలంగాణ ప్రజాసమితి గెలిచాయి. అన్ని పార్టీలకు ప్రాతినిధ్యం ఉన్న ఈ నియోజకవర్గంలో ఈసారి ఎన్నికల్లో ట్రై యాంగిల్ ఫైట్ హాట్ టాపిక్ గా మారుతోంది. కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రధాన ప్రతిపక్షంగా ఉన్న బీఆర్ఎస్ మూడు పార్టీలు నువ్వా నేనా అన్నట్లు తలపడనున్నాయి. ప్రస్తుతం కరీంనగర్ ఎంపీగా బీజేపీకి చెందిన బండి సంజయ్ కొనసాగుతున్నారు. త్వరలో జరగనున్న పార్లమెంటు ఎన్నికల్లో కరీంనగర్ స్థానాన్ని హస్తగతం చేసుకోవాలని కాంగ్రెస్ చూస్తుంది. పదేళ్లు అధికారం కోల్పోయిన కాంగ్రెస్, ఇటీవల అసెంబ్లీ ఎన్నికల్లో గెలిచి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసి పార్లమెంట్ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పావులు కదుపుతుంది. కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గంలో పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో 17.92 లక్షల మంది ఓటర్లు ఉన్నారు. పురుషుల కన్నా మహిళా ఓటర్లు 50 వేలు అధికంగా ఉండడం విశేషం. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని ఏడు అసెంబ్లీ స్థానాల్లో నాలుగు కాంగ్రెస్, మూడు బీఆర్ఎస్ గెలుచుకుంది. వేములవాడ, హుస్నాబాద్, చొప్పదండి, మానకొండూర్ అసెంబ్లీ నియోజకవర్గాల్లో కాంగ్రెస్ జయకేతనం ఎగురవేయగా కరీంనగర్, సిరిసిల్ల, హుజురాబాద్ అసెంబ్లీ స్థానాలను బీఆర్ఎస్ దక్కించుకుంది. బీజేపీ హుజురాబాద్ సిట్టింగ్ స్థానాన్ని కోల్పోయింది. హుజురాబాద్, కరీంనగర్ లో బీజేపీ రెండో స్థానంలో నిలిచింది.

**అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ ఆధిక్యం**

అసెంబ్లీ ఎన్నికల్లో పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో మొత్తం 13 లక్షల 76 వేల 685 ఓట్లు పోల్ కాగా అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ కంటే బీఆర్ఎస్ కు 5249 ఓట్లు ఎక్కువగా వచ్చాయి. బీఆర్ఎస్ కు 5 లక్షల 17 వేల 601 ఓట్లు రాగా కాంగ్రెస్ కు 5 లక్షల 12 వేల 352 ఓట్లు, బీజేపీకి 2 లక్షల 50 వేల 400 ఓట్లు లభించాయి. సిట్టింగ్ ఎంపీగా ఉన్న బీజేపీ నేత బండి సంజయ్ కి 2019 పార్లమెంట్ ఎన్నికల్లో 4 లక్షల 98 వేల 276 ఓట్లు లభించగా నాలుగున్నర ఏళ్ల తర్వాత జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీకి రెండు లక్షల 50 వేల ఓట్లే దక్కాయి.

అసెంబ్లీ ఎన్నికల్లో పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలో కాంగ్రెస్ మెజార్టీ స్థానాలు గెలుచుకున్నప్పటికీ, వారికి లభించిన ఓట్లు బీఆర్ఎస్ కంటే 5249 తక్కువగా ఉండడం, బీజేపీ సిట్టింగ్ ఎంపీగా బండి సంజయ్ కొనసాగుతుండడంతో పార్లమెంట్ ఎన్నికల్లో మూడు పార్టీలు కరీంనగర్ పై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాయి. బీజేపీ నుంచి సిట్టింగ్ ఎంపీ బండి సంజయ్ మళ్లీ పోటీ చేస్తుండగా బీఆర్ఎస్ నుంచి మాజీ ఎంపీ బోయినిపల్లి వినోద్ కుమార్ పోటీలో నిలిచారు. కాంగ్రెస్ నుంచి వెలిచాల రాజేందర్ రావును నామినేషన్ ల చివరి రోజున అధికారికంగా ప్రకటించి బరిలో నిలిపారు. కాంగ్రెస్ అభ్యర్థికి కర్త కర్మ క్రియగా మంత్రి పొన్నం ప్రభాకర్ వ్యవహరిస్తున్నారు. కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గం నుంచి కేసీఆర్ 2004 లో కాంగ్రెస్ మద్దతుతో తొలిసారి ఎంపిగా గెలుపొంది కేంద్ర కార్మిక మంత్రిగా కొనసాగారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం యూపీఏ సర్కార్ నుంచి బయటకు వచ్చి ఎంపీ పదవికి రాజీనామా చేయడంతో 2006లో జరిగిన ఉపఎన్నికల్లో టీఆర్ఎస్ నుంచి 2 లక్షల పైచిలుకు ఓట్ల మెజారిటీతో గెలుపొందారు. తెలంగాణ ఉద్యమానికి ఊతమిస్తూ మరోసారి ఎంపీ పదవికి రాజీనామా చేయడంతో ఉద్యమ బిడ్డగా 2008 ఉప ఎన్నికలో కేసిఆర్ ను మరోసారి కరీంనగర్ ప్రజలు గెలిపించి ప్రత్యేక తెలంగాణ ఆకాంక్షను చాటి చెప్పారు. 2009లో జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ నుంచి పోటీ చేసిన పొన్నం ప్రభాకర్ 52 వేల ఓట్ల మెజారిటీతో టీఆర్ఎస్ అభ్యర్థి బోయినిపల్లి వినోద్ కుమార్ పై గెలిచారు. ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం పార్లమెంట్ లో పొన్నం తన వాణి వినిపించి పెప్పర్ స్ప్రే దాడికి గురయ్యారు.

అందరి పోరాట ఫలితంగా తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక 2014 లో జరిగిన ఎన్నికల్లో టీఆర్ఎస్ నుంచి పోటీ చేసిన వినోద్ కుమార్ ఎంపీగా గెలుపొందారు. అప్పట్లో కాంగ్రెస్ అభ్యర్థి పొన్నం ప్రభాకర్ పై వినోద్ కుమార్ 2 లక్షల ఐదు వేల మెజారిటీ తో జయకేతనం ఎగురవేశారు. ఇక 2019 ఎన్నికల్లో బీజేపీ నుంచి బండి సంజయ్ బీఆర్ఎస్ నుంచి వినోద్ కుమార్, కాంగ్రెస్ నుంచి పొన్నం ప్రభాకర్ పోటీ చేయగా బీఆర్ఎస్ పై బీజేపీ అభ్యర్థి బండి సంజయ్ 89 వేల 508 ఓట్ల మెజారిటీతో గెలుపొందారు. కాంగ్రెస్ అభ్యర్థి పొన్నం లక్షా 79 ఓట్లు పొంది మూడో స్థానానికి పరిమితం అయ్యారు.

**ఎవరేం తక్కువ కాదు**

మూడు ప్రధాన పార్టీలు తక్కువే కాదన్నట్లు వ్యవహరించడంతో తాజా కరీంనగర్ రాజకీయాలు రక్తికట్టిస్తున్నాయి. ప్రధాన రాజకీయ పార్టీల నేతల మధ్య మాటల యుద్ధం సాగుతుంది. విమర్శలు.. ఆరోపణలు.. సవాళ్లు ప్రతిసవాళ్లతో ప్రజల్ని ఆకర్షించేందుకు కాంగ్రెస్( బీజేపీ(, బీఆర్ఎస్ పోటీ పడుతున్నాయి. పార్లమెంట్ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేస్తున్నారు. బహిరంగ సవాళ్లతో రాజకీయ దుమారం రేపుతున్నారు. వలసలను ప్రోత్సహిస్తూ రోజురోజుకూ ఎన్నికల వాతావరణాన్ని హీటెక్కిస్తున్నారు. రాజకీయ పార్టీల వ్యూహం ఎలా ఉన్నా..? చైతన్యం గల కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఓటర్లు ఈసారి విలక్షణమైన తీర్పు ఇచ్చే పనిలో నిమగ్నమయ్యారు. రాజకీయ పార్టీల ఎత్తుగడలను గమనిస్తూ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ కు పట్టం కట్టిన ప్రజలు, పార్లమెంట్ ఎన్నికల్లో కేంద్రంలో ఏ పార్టీ అధికారంలో ఉంటే మనకు మేలు జరుగుతుందో ఆ పార్టీకి పట్టం కట్టాలని డిసైడ్ అయినట్లు తెలుస్తోంది.

# మాయమవుతున్న గుండ్లపోచంపల్లి రాతిచిత్రాలు

మెదక్, మే 2: మెదక్ జిల్లాలోని గుండ్లపోచంపల్లి సమీపంలో రాతి చిత్రాలను గుర్తించారు. రియల్ ఎస్టేట్ విస్తరణతో ఈ తరహా రాతిచిత్రాలు కనుమరుగయ్యే అవకాశం ఉందని చరిత్రకారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. హైదరాబాద్ కు 25 కి.మీ.ల దూరంలో కొంపెల్లి గ్రామానికి చేరువలోవున్న గుండ్ల పోచంపల్లికి 2 కి.మీ.దూరంలో ప్రభుత్వ అటవీ భూముల అంచున 3శిలాశ్రయాలలో కొత్తగా రాతిచిత్రాలు కనుగొనబడ్డాయి. ఈ చిత్రిత శిలాశ్రయాలు భౌగోళికంగా 17.5820 డిగ్రీల అక్షాంశాలు,78.4617 డిగ్రీల రేఖాంశాలపై, సముద్రమట్టానికి 545మీ.ల ఎత్తున వున్నాయి. గుండ్లపోచంపల్లికి చెందిన సాయికృష్ణ, దక్కన్ యూనివర్సిటీ చారిత్రక పరిశోధక విద్యార్థి, యువ ఇంజనీర్ (ప్రస్తుతం ఏఎస్సైలో ఉద్యోగి, డాక్టరేటు సాధించాడు.) చరిత్రపై ఆసక్తితో తన అన్వేషణను తన ఊరి నుంచే మొదలుపెట్టి సఫలీకృతంగా ఈ మూడు చిత్రితశిలాశ్రయాలను కనుగొన్నాడు. కొత్త తెలంగాణ చరిత్ర బృందాన్ని తమ గ్రామానికి ఆహ్వానించి మాకు వాటిని చూపించాడు. ఈ చారిత్రక యాత్రలో చరిత్ర బృందం యొక్క సభ్యులు శ్రీరామోజు హరగోపాల్, వేముగంటి మురళీకృష్ణ, బెల్లంకొండ సంపత్ కుమార్, ఫారెస్ట్ గార్డ్, సాయికృష్ణ తోడుగా రాతి చిత్రాలు పరిశీలించారు. మొదటిలో మధ్యశిలాయుగం, నవీన శిలాయుగం సంధికాలానికి చెందిన రాతి చిత్రాలున్నాయి. చాలా అందంగా చిత్రించిన ఎరుపురంగు అడవిదున్నల చిత్రాలు ఆధునిక చిత్రకారుల పెయింటింగ్సునే సవాలు చేసేంత గొప్పగా కళాత్మకంగా వున్నాయి. రెండడుగుల ఎత్తు, మూడడుగుల పొడవున్న ఈ చిత్రాలు తెలంగాణ పూర్వయుగ చరిత్రకు కొత్తపేజీలు. ఇక్కడే కొన్ని రాతిపనిముట్లు లభించాయి. వాటిలో బూమరాంగు వంటి వంపుగల రాతిపనిముట్టు, పెచ్చురాళ్ళతో ఒకవైపు చెక్కిన గొడ్డళ్ళు, బొరిగెలవంటివి, రాతికత్తులు, మరొక నునుపైన రెండువైపులచెక్కిన రాతిగొడ్డలిముక్క (నవీనశిలా యుగానికి చెందినది)ఉన్నాయి. రెండవ శిలారాయి చాలా ముఖ్యమైనది. ఎక్కువ చిత్రాలు వేర్వేరుకాలాల్లో ఒకదానిపై మరొకసారి గీసిన రాతి చిత్రాలు చాలా వున్నాయి.

ఒకచోట అందమైన మొదటి శిలాశ్రయంలోని అడవిదున్నలతో పోలికలున్న చిత్రణతో మూపురమున్న ద్విశూలం వంటి వంపు కొమ్ములతో ఒక ఎద్దు ఉంది. ఇక దాని పక్కన గొప్ప చిత్రకారుని చేతిలో రూపుదిద్దుకున్న చిత్రం వంటి రెండెద్దులబొమ్మ, ఒక ఎద్దు వెనక మరొక ఎద్దు వాటి కొమ్ములు మధ్యలో అగుపిస్తుంటాయి. అదొక జమిలి ఎద్దుల బొమ్మ లెక్క కనిపిస్తుంది. వీటికి దగ్గరలో ఒక దుప్పిబొమ్మ చిత్రించిన తీరు మనోహరంగా ఉంది. ఈ పెద్ద చిత్రాల కాన్వాసులో మరొకచోట సన్నని గీతల ఏనుగు బొమ్మవుండడం విశేషం. మెదక్ జిల్లా అస్తలాపూర్ తర్వాత ఏనుగు కనిపించడం ఇక్కడే. చిత్రాల అంచులతో అంతటా ఈటెలు,తాళ్ళవలలు ధరించిన వేటగాళ్ళబృందాలు కని పిస్తున్నాయి. అవి కొంచెం ఎక్కువగా అయి వున్నాయి. ఇంకొక చోట సామూహిక నృత్యం చేస్తున్న ముగ్గురు ఆదిమానవుల దృశ్యం గొప్పచిత్రం. వాళ్ళ పక్కన పడివున్న జంతుదేహాలు కనిపిస్తున్నాయి. ఈ శిలాశ్రయం వద్ద పరిశోధన జరిపితే ఆదిమానవుల పనిముట్లు దొరికే అవకాశముంది. మొదటి శిలాశ్రయం 10 అడుగుల ఎత్తు లోపలే వుంది. ఈ రెండో శిలాశ్రయం 20 అడుగుల ఎత్తులో వుంది. మూడో శిలాశ్రయంలో రాతిచిత్రాలన్నీ మాసిపోయివున్నాయి. పెద్దవి, పొడవైన కొమ్ములున్న మగజింక(ఇర్రి)వంటి జంతువు చిత్రించబడి వుంది. మరికొన్ని జింకలవంటి అస్పష్టచిత్రాలు అక్కడ అగుపిస్తున్నాయి. ఈ శిలాశ్రయం 30 అడుగుల ఎత్తులో వుంది. ఈ చిత్రిత శిలాశ్రయాలు మూడుయుగాల ప్రతినిధులు. మూడో శిలాశ్రయం ప్రాచీనశిలాయుగానికి, మధ్యశిలాయుగానికి కూడా చెందినది. ఇక్కడి బొద్దుగీతల బొమ్మలు చాలా రఫ్ గా వున్నాయి. అంత ఎత్తున ఆదిమానవుల నివాసమున్నది మధ్యశిలాయుగాలకు ముందుననే. దట్టమైన అడవిలో క్రూర జంతువులనుండి రక్షణకై ఇంత ఎత్తులలో వుండడం సహజంగా మధ్యశిలాయుగంనాటి లక్షణం. రెండవ శిలాశ్రయంలోని బొమ్మలు రెండుతరాలకు చెందినవిగా అగుపిస్తున్నాయి. సన్నని గీతలబొమ్మలు, వీటిలో ఆడవాళ్ళ బొమ్మలు లేవు. వేట దృశ్యాలు వీటి ప్రత్యేకత. చాల్కోలిథిక్ పీరియడ్లో వేసిన బొమ్మల వలె జననేంద్రియాల చిత్రణ లేదు వీటిలోవేసిన బొమ్మల మీదనే బొమ్మలు వేసివున్నాయంటే తర,తరాలుగా ఆదివాసుల ఆవాసంగా ఈ ప్రదేశముండివుంటుంది. రెండోతరం బొమ్మలన్నీ, కళాత్మకత వుట్టిపడుతున్నాయి. రెండెద్దుల బొమ్మలోని చిత్రకళానైపుణ్యం ఆదిమానవుల ఈస్థటిక్సుని తెలియచేస్తున్నది.

మొదటి శిలాశ్రయం రాతిపనిముట్లవల్ల మధ్యశిలాయుగానిదని, రాతిచిత్రాల వల్ల నవీనశిలాయుగానిదని తెలుస్తున్నది. ఒకేచోట ఆదిమానవుల సాంస్కృతిక వైభవాన్ని చూడగలగడం ఒక అద్భుతం, అపూర్వం. రోజురోజుకూ రియల్ ఎస్టేట్ విస్తరణ సాగుతుండటంతో ఈ తరహా రాత్రి చిత్రాలు కనుమరుగయ్యే అవకాశాలు ఉన్నాయని కొత్త తెలంగాణ చరిత్ర బృందం సభ్యులు ఆందోళన వ్యక్తం చేశారు. వీటి రక్షణ కోసం కేంద్రమంత్రి నుంచి స్థానిక రెవెన్యూ అధికారుల వరకు విజ్ఞప్తులు చేసినా ఫలితం మాత్రం శూన్యంగా ఉందని వాపోయారు.

# ‘ప్రసన్న వదనం’యూనిక్ కాన్సెప్ట్ తో రియల్ కమర్షియల్ సినిమా. థౌజండ్ పర్సెంట్ బ్లాక్ బస్టర్ అవుతుంది: ప్రెస్ మీట్ లో హీరో సుహాస్

యంగ్ ట్యాలెంటెడ్ సుహాస్ హీరోగా రూపొందిన యూనిక్ సస్పెన్స్ థ్రిల్లర్' ప్రసన్న వదనం'. స్టార్ డైరెక్టర్ సుకుమార్ వద్ద అసోసియేట్ గా పని చేసిన అర్జున్ వై కె దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని జెఎస్ మణికంఠ, టి ఆర్ ప్రసాద్ రెడ్డి నిర్మిస్తున్నారు. పాయల్ రాధాకృష్ణ, రాశి సింగ్ హీరోయిన్స్ గా నటిస్తున్నారు. ఇప్పటికే విడుదల ఈ సినిమా టీజర్, ట్రైలర్ సాంగ్స్ కి ట్రెమండస్ రెస్పాన్స్ వచ్చింది. మే3న సినిమా ప్రేక్షకుల ముందుకు వస్తోంది. ఈ నేపథ్యంలో చిత్ర యూనిట్ ప్రెస్ మీట్ నిర్వహించింది.

ప్రెస్ మీట్ లో హీరో సుహాస్ మాట్లాడుతూ..ప్రసన్న వదనం మే3న ప్రేక్షకుల ముందుకు వస్తోంది. నిన్ననే ఫస్ట్ కాపీ చూశాం. సినిమా థౌజండ్ పర్సెంట్ బ్లాక్ బస్టర్. ఇందులో డౌట్ లేదు. చాలా కాన్ఫిడెంట్ గా వున్నాం. నా సినిమాలు మౌత్ టాక్ వలన వెళ్తాయి కాబట్టి తొందరగా ఎవరికి కుదిరితే వారు సినిమా చూసి మిగతా వారికి చెప్పాలి. ఇంతకుముందు సినిమాల కంటే ఈ సినిమా చాలా బాగా రన్ అవుతుందని భావిస్తున్నాను. ప్రేక్షులకు చాలా తృప్తిని ఇచ్చే సినిమా ఇది. సీట్ ఎడ్జ్ లో కూర్చుని సినిమా చూస్తారు. అదిరిపోయిందని క్లాప్స్ కొడతారు' అన్నారు.

దర్శకుడు అర్జున్ మాట్లాడుతూ.. ఇది దర్శకుడిగా నా మొదటి చిత్రం. సినిమా చాలా బావొచ్చింది. ఫస్ట్ కాపీ చూశాం. థియేటర్స్ లో చూడటానికి ఆసక్తిగా ఎదురుచూస్తున్నాం. ఇది యూనిక్ కాన్సెప్ట్ తో రియల్ కమర్షియల్ ఫిల్మ్. ఫన్, థ్రిల్ రోమాన్స్, ఎమోషన్స్ అన్ని ఎలిమెంట్స్ వుంటాయి. సుహాస్ అద్భుతంగా చేశారు. సినిమా తప్పకుండా అందరినీ అలరిస్తుంది. అందరూ వచ్చి థియేటర్స్ లో చూడాలి' అని కోరారు.

రాశి సింగ్ మాట్లాడుతూ.. సినిమా ప్రమోషనల్ కంటెంట్ చాలా వైరల్ అయ్యింది. ఇందులో నా పాత్ర కొత్తగా వుంటుంది. సుహాస్ గారు చాలా నేచురల్ యాక్టర్. ఆయనతో పని చేయడం ఆనందంగా వుంది. ఈ సినిమాలో పని చేసిన అందరికీ పేరుపేరునా ధన్యవాదాలు. మే3న తప్పకుండా సినిమా చూడండి. మీ అందరినీ అలరిస్తుంది' అన్నారు

పాయల్ రాధాకృ మాట్లాడుతూ.. ప్రసన్న వదనం యూనిక్ కాన్సెప్ట్ తో అందరినీ అలరించే చిత్రం. సుహాస్ గారితో వర్క్ చేయడం చాలా మంచి అనుభవం. ఇందులో పక్కంటి అమ్మాయిలా కనిపించే పాత్ర చేస్తున్నాను. ఈ అవకాశం ఇచ్చిన దర్శక నిర్మాతలకు ధన్యవాదాలు. సినిమా తప్పకుండా అందరినీ అలరిస్తుంది' అన్నారు

నిర్మాత ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ.. టీజర్ ట్రైలర్ సాంగ్స్ కి అద్భుతమైన స్పందన వచ్చింది. మే3న సినిమా విడుదల కాబోతుంది. ఈ సినిమా పర్ఫెక్ట్ సమ్మర్ ట్రీట్. అందరూ ఖచ్చితంగా ఎంజాయ్ చేస్తారు' అన్నారు.

నిర్మాత జెఎస్ మణికంఠ మాట్లాడుతూ.. మే3న సినిమా ప్రేక్షకుల ముందుకు వస్తోంది. అందరూ తప్పకుండా థియేటర్స్ లో చూడండి. వందకి వంద శాతం అలరిస్తుంది. అందరూ థియేటర్స్ కి వచ్చి మమ్మల్ని ప్రోత్సహించాలని కోరుకుంటున్నాం' అన్నారు.




## హరిహర వీరమల్లు టీజర్ విడుదల గూస్ బంప్స్ వస్తున్నాయి



హైదరాబాద్: క్రిష్ దర్శకత్వంలో జనసేన అధినేత పవర్ స్టార్ పవన్ కల్యాణ్ నటిస్తున్న హరి హర వీరమల్లు సినిమా టీజర్ వచ్చేసింది. దీంతో పవన్ అభిమానులకు ఆనందానికి హద్దులు లేకుండా పోయాయి. ధర్మం కోసం యుద్ధం అంటూ సాగే ట్రైలర్ చూస్తే గూస్ బంప్స్ వస్తున్నాయి. ఈ ట్రైలర్‌లో పవన్ నటన బాగుండడంతో సినిమాపై అంచనాలు పెరిగాయి. ఈ సినిమాలో మెగా పవర్ స్టార్ బందిపోటుగా తన నటనతో విశ్వరూపం చూపించనున్నాడు. మొఘలాయిలు, కుతుబ్ షాహీలు కథతో ఈ సినిమాను తెరకెక్కిస్తున్నారు. జనసేన అధినేత పవన్ కల్యాణ్ ఏపి అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో బిజీగా ఉన్నాడు. పవన్ తీరక లేకుండా ప్రచారం చేస్తున్నాడు. హరి హర వీరమల్లు సినిమా షూటింగ్ బ్రేక్ ఇచ్చి రాజకీయాలపై ఎక్కువ సమయం కేటాయిస్తున్నాడు. పార్లమెంట్, ఏపి అసెంబ్లీ ఎన్నికలు ముగిసిన తరువాత ఈ సినిమా షూటింగ్ లో ఆయన పాల్గొననున్నారు.

## ప్రభాస్ సినిమాలో సంజయ్ దత్!




హైదరాబాద్: ప్రభాస్ నటించే సినిమాలో హిందీ నటుడు సంజయ్ దత్ కూడా నటించబోతున్నాడని సినీ ప్రపంచంలో టాక్. ప్రభాస్ కొత్త సినిమా ‘రాజా సాబ్’ అనే హారర్ కామెడీ సినిమాలో బాలీవుడ్ నటుడు సంజయ్ దత్ నటించబోతున్నాడు. అయితే దీనిపై అధికారికంగా ఎలాంటి సమాచారం అయితే లేదు. కానీ సినీ సర్కిల్ లో మాత్రం ఈ విషయం చక్కర్లు కొడుతోంది.

ఈ సినిమాలో సంజయ్ దత్ ఆత్మ పాత్రను పోషించబోతున్నాడని టాక్. మరో మాట ఏమిటంటే ప్రభాస్ కు తాతగా సంజయ్ దత్ ఈ సినిమాలో నటిస్తున్నాడని. ప్రస్తుతం సంజయ్ దత్ పూరీ జగన్నాథ్ దర్శకత్వంలో ‘డబుల్ ఇస్మార్ట్’ సినిమా చేస్తున్నాడు. ఈ సినిమా పూర్తయ్యేంత వరకు అతడు ప్రభాస్ షూటింగ్ కైతే రాబోడని అంటున్నారు.

ప్రభాస్ నటిస్తున్న ‘రాజా సాబ్’ హారర్ కామెడీ సినిమా. ఇందులో ఆయన సరసన మాలవికా మోహనన్ నటిస్తోంది. ఈ సినిమాకు ఎస్. తమన్ సంగీతం అందిస్తున్నారు. ఈ సినిమా తెలుగు, తమిళ్, మలయాళం, కన్నడ, హిందీ భాషలలో రిలీజ్ కానున్నది. ఇప్పటికి ఈ సినిమా షూటింగ్ 40 శాతం పూర్తి చేసుకుంది.

## సరికొత్త కాన్సెప్ట్‌తో నయా సినిమా



సరికొత్త కాన్సెప్ట్‌తో నయా సినిమాతెలుగు చిత్ర పరిశ్రమలో నూతన దర్శకులు, నిర్మాతలు తీస్తోన్న చిత్రాలు విజయాన్ని సాధిస్తున్నాయి. కాన్సెప్ట్, కంటెంట్ ఓరియెంటెడ్ చిత్రాలు ఎక్కువగా సక్సెస్ అవుతున్నాయి. ఈ క్రమంలోనే ఆర్ట్ మేకర్స్ సమర్పణలో మద్దుల మదన్ కుమార్ దర్శకుడిగా పరిచయం కాబోతున్నారు. సౌజన్య కావూరి నిర్మిస్తున్న ఈ మొదటి ప్రాజెక్ట్ ప్రొడక్షన్ నెం. 1కి సంబంధించిన పూజా కార్యక్రమాలు ఇటీవల మణికొండలోని శివాలయంలో జరిగాయి.

ఈ కార్యక్రమానికి రచయిత, శ్రీశైల దేవస్థానం పూర్వ ప్రత్యేక సలహాదారు పురాణపండ శ్రీనివాస్, విరాజ్ అశ్విన్‌లు ముఖ్య అతిథులుగా విచ్చేశారు. ఈ ఈవెంట్‌లో పురాణపండ శ్రీనివాస్ మాట్లాడుతూ, ‘సినీ రంగంలోకి వస్తోన్న కొత్త తరంలో కూడా ఎందరో ప్రతిభా సామర్థ్యాలతో అద్భుతాల్ని ఆవిష్కరిస్తున్నారు. ఏ విత్తనంలో ఎంతటి అద్భుత మహా వృక్షం దాగుందో తెలియకుండా విశ్లేషించకూడదు. ఈ సినిమా తప్పకుండా మంచి విజయాన్ని సాధించి, యూనిట్ అందరికీ మంచి పేరు రావాలని ఆశిస్తున్నాను' అని అన్నారు.

ముహూర్తపు సన్నివేశానికి హీరో రవితేజ మహాదాస్యంపై ‘బేబీ’ ఫేమ్ విరాజ్ అశ్విన్ క్లాప్ కొట్టగా, రచయిత పురాణపండ శ్రీనివాస్ కెమెరా స్విచ్ ఆన్ చేశారు. ఈ చిత్రానికి దియా, సంజీవ్ కోనేరు, వెంకట్ రమణారెడ్డి సహ నిర్మాతలుగా వ్యవహరిస్తున్నారు.

‘ఈ చిత్రంలో నటించే నటీనటుల వివరాలను త్వరలోనే తెలియజేస్తాం. ఓ మంచి కాన్సెప్ట్‌తో ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నాం. ఇప్పటివరకు ఇలాంటి అంశంతో సినిమా రాలేదు. అన్ని వర్గాల ప్రేక్షకుల్ని మెప్పించేలా ఈ సినిమా ఉంటుందని కచ్చితంగా చెప్పగలం' అని మేకర్స్ అన్నారు.

ఈ చిత్రానికి కెమెరామెన్ : నితిన్ రెడ్డి చిమ్ముల, ఎడిటింగ్ : అఖిల్ దేశ్పాండే, సంభాషణలు, పాటలు : జక్క రాజశేఖర్ రెడ్డి, ఆర్ట్ డైరెక్టర్ : మక్కెన విజరు.

## పుష్పరాజ్ సందడి మొదలైంది



పుష్పరాజ్ సందడి మొదలైందిప్రపంచవ్యాప్తంగా సినిమా ప్రేక్షకులు ఎదురుచూస్తున్న చిత్రం ‘పుష్ప–2 ది రూల్’. ‘పుష్ప ది రైజ్‌తో ప్రపంచ సినీ ప్రేమికులను అమితంగా ఆకట్టుకోవడమే ఇందుకు కారణం. ఇక ప్రస్తుతం నిర్మాణంలో ఉన్న సీక్వెల్ పుష్ప–2 ది రూల్ గురించి తాజాగా చిత్ర యూనిట్ ఇచ్చిన అప్‌డేట్ అందర్నీ సర్‌ప్రైజ్ చేసింది. ఈ చిత్రం నుంచి మే డే సందర్భంగా తెటలుగు, హిందీ, తమిళ, మలయాళ, కన్నడ, బెంగాలీ భాషల్లో ‘పుష్ప.. పుష్ప పుష్ప పుష్పరాజ్’ అంటూ సాగే తొలి లిరికల్ వీడియోను విడుదల చేశారు మేకర్స్. అల్లు అర్జున్ హీరోగా డైరెక్టర్ సుకుమార్ దర్శకత్వంలో తెరకెక్కిన ‘పుష్ప ది రైజ్.. ‘ఎంతటి సంచలన విజయం సాధించిందో ప్రత్యేకంగా గుర్తు చేయాల్సిన అవసరం లేదు. 2021 బిగ్గెస్ట్ కమర్షియల్ బ్లాక్‌బస్టర్‌గా నిలిచింది పుష్ప. అల్లు అర్జున్ కెరీర్‌లోనే అతిపెద్ద విజయంగా నిలవడంతోపాటు.. తనకు జాతీయస్థాయి అవార్డు తెచ్చి పెట్టిన చిత్రంగా రికార్డ్ క్రియేట్ చేసింది. దీంతో దీనికి సీక్వెల్‌గా తెరకెక్కుతోన్న ఈ చిత్రం పై భారీ అంచనాలు పెరిగాయి. ఆగస్టు 15న స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఈ చిత్రాన్ని వరల్డ్ వైడ్‌గా విడుదల చేయనున్నారు. అల్లు అర్జున్, రష్మిక మందన్న, ఫహాద్ ఫాజిల్, ధనుంజరు, సునీల్, అనసూయ భరద్వాజ్ తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి కథ–కథనం–దర్శకత్వం: సుకుమార్, నిర్మాతలు: నవీన్ ఏర్నేని, వై రవిశంకర్, సినిమాటోగ్రఫర్: మిరోస్లా క్యూబా బ్రోజెక్, సంగీతం: దేవి శ్రీ ప్రసాద్.

## ఫ్యామిలీ అంతా ఎంజాయ్ చేసే సినిమా




కామెడీ కింగ్ అల్లరి నరేష్ ఔట్ అండ్ ఔట్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ 'ఆ ఒక్కటీ అడక్కు' తో రాబోతున్నారు. మల్లి అంకం దర్శకుడిగా పరిచయమవుతున్న ఈ చిత్రాన్ని చిలక ప్రొడక్షన్స్ బ్యానర్‌పై రాజీవ్ చిలక నిర్మిస్తున్నారు. ఫరియా అబ్దుల్లా హీరోయిన్‌గా నటించారు. స్టార్ రైటర్ అబ్బూరి రవి చిత్రానికి డైలాగ్స్ అందించారు. అల్లరి నరేష్ చాలా కాలం తర్వాత చేస్తున్న కామెడీ ఎంటర్‌టైనర్ కావడంతో ఈ సినిమాపై ప్రత్యేక ఆసక్తి నెలకొంది. శుక్రవారం ఈ సినిమా గ్రాండ్‌గా విడుదల కానున్న నేపథ్యంలో హీరో అల్లరి నరేష్ విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ “పెళ్లిని ఇప్పటివరకూ ఫన్‌తో చూపించారు.

అయితే ఈ సినిమాలో పెళ్లి వెనుక ఒక సమస్య, స్కామ్, పెళ్లి చుట్టూ జరుగుతున్న కోట్ల వ్యాపారంను వినోదాత్మకంగా చూపిస్తూనే మంచి సందేశం వుంటుంది. సినిమా అంతా ఎంటర్ టైనర్ గా వుంటుంది. చివరి రెండు రీళ్లలో ఎమోషనల్ టచ్ వుంటుంది. –దర్శకుడు మల్లి ఈ కథ చెప్పినపుడు అందులోని పాయింట్ కి చాలా కనెక్ట్ అయ్యాను. నిజజీవితంలో జరిగిన చాలా సంఘటనలని పరిశోధించే ఈ కథని తయారు చేశారు. కథలో సహజత్వం ఉట్టిపడుతుంది. కామెడీ లోనే చక్కని సందేశం వుంది. ప్రస్తుతం పెళ్లి చుట్టూ ఎలాంటి స్కామ్స్ జరుగుతున్నాయనేది ఇందులో చూపించిన తీరు ప్రేక్షకులని ఆలోచింపచేసేలా వుంటుంది. మల్లి ఈ కథని చాలా బలంగా రాసుకున్నారు.

దీనికి రచయితగా అబ్బూరి రవి తోడయ్యారు. కామెడీ, ఎమోషన్ అద్భుతంగా రాశారు. ఈ సినిమాలో చూపించే సందేశం ప్రేక్షకులని కదిలించేలా వుంటుంది. –మల్లి ఈ కథ అనుకున్నప్పుడే హీరోయిన్ ఫరియా అయితే జోడి బావుంటుందని అనుకున్నారు. ఫరియాకి కథ చెప్పడం, ఆమెకు కథ నచ్చి సినిమా చేయడం జరిగింది. –ఈ సినిమాలో యంగ్ కోవై సరళ లాంటి పాత్ర కావాలన్నప్పుడు జామి లివర్‌ని ఎంపిక చేశాం. తను అద్భుతమైన ఆర్టిస్ట్. 'ఆ ఒక్కటీ అడక్కు' మంచి ఫ్యామిలీ ఎంటర్‌టైనర్. ఫ్యామిలీ అంతా చూసి సరదాగా ఎంజాయ్ చేసే సినిమా”అని అన్నారు.

## హీరో నవీన్ చంద్రకు దాదాసాహెబ్ ఫాల్కే ఫిలిం ఫెస్టివల్ అవార్డు: ఒక గొప్ప గౌరవం



ఇంపాక్ట్ స్టార్ నవీన్ చంద్ర మరో అద్భుతమైన ఘనత సాధించారు. ఈ ఏడాది దాదాసాహెబ్ ఫాల్కే ఫిల్మ్ ఫెస్టివల్‌లో ఉత్తమ నటుడిగా అవార్డు అందుకున్నారు. “మంత్ ఆఫ్ మధు” సినిమాలోని ఆయన అద్భుతమైన నటనకు గాను ఈ ప్రతిష్టాత్మకమైన పురస్కారం లభించింది. భారతీయ సినిమా చరిత్రలో దిగ్గజాలైన దాదాసాహెబ్ ఫాల్కే ఫిలిం ఫెస్టివల్ పేరిట ఇవ్వబడే ఈ అవార్డు అందుకోవడం నవీన్ చంద్ర సత్తా ఏంటో నిరూపించింది. ఈ మంత్ అఫ్ మధు అమెజాన్ ప్రైమ్ అలాగే ఆహాలో స్ట్రీమింగ్ అవుతుంది.

ఇది కేవలం అవార్డు మాత్రమే కాదు, నవీన్ చంద్ర టాలెంట్‌కు, సినిమా పట్ల ఆయనకున్న అంకితభావానికి గుర్తింపు. తెలుగు, తమిళం, హిందీ భాషల్లో ఆల్రెడీ ఒక స్టార్ అయిన నవీన్ చంద్ర.. 2011లో “అందాల రాక్షసి” సినిమాతో హీరోగా ఎంట్రీ ఇచ్చారు. ఆ తర్వాత కంటెంట్‌లో బలం ఉన్న కథలనే ఎంచుకుంటూ, తెలుగు సినిమా ఫీల్డ్‌ని ఏలారు. ప్రస్తుతం “గేమ్ ఛేంజర్” వంటి పాన్ ఇండియా సినిమాతో పాటు మరికొన్ని సినిమాల్లో నటిస్తూ దూసుకుపోతున్నారు. అంతేకాకుండా అమెజాన్ ప్రైమ్ లో విడుదలైన “ఇన్స్పెక్టర్ రుషి” వెబ్ సిరీస్‌తో డిజిటల్ వరల్డ్‌ని కూడా షేక్ చేస్తున్నారు

ఆయన ఇంకా ఎన్నో అద్భుతమైన పాత్రలతో, సినిమాలతో మనల్ని అలరించబోతున్నారు అందులో ఎటువంటి సందేహం లేదు.

## సుకృతి వేణి బండ్రెడ్డికి ఉత్తమబాల నటిగా దాదా సాహెబ్ ఫాల్కే పురస్కారం

జీనియస్ డైరెక్టర్ సుకుమార్, శ్రీమతి తబితా సుకుమార్ దంపతుల కుమార్తె సుకృతి వేణి బండ్రెడ్డిని ఉత్తమబాల నటిగా దాదా సాహెబ్ ఫాల్కే పురస్కారం వరించింది. ఆమె ప్రధాన పాత్రలో నటించిన గాంధీ తాత చెట్టు చిత్రంలో ఉత్తమనటనకు గాను ఈ అవార్డును అందజేశారు. మంగళవారం ఢిల్లీలో జరిగిన అవార్డుల ప్రధానోత్సవ కార్యక్రమంలో ఈ అవార్డును అందజేశారు. ప్రస్తుతం ఇంటర్నేషనల్ స్కూల్ ఆఫ్ హైదరాబాద్‌లో గ్రేడ్ 8 అభ్యసిస్తున్న సుకృతి వేణి బండ్రెడ్డి నటించిన ఈ చిత్రం గతంలో కూడా పలు ఇంటర్నేషనల్ ఫిల్మ్ ఫెస్టివల్‌లో ప్రదర్శింపబడి, సుకృతి నటనకు ప్రశంసల జల్లులతో పాటు ఈ చిత్రం పలు అవార్డులను గెలుచుకుంది. దుబాయ్ ఇంటర్నేషనల్ ఫిల్మ్ ఫెస్టివల్, ఇండియన్ ఫిల్మ్ ఇంటర్నేషనల్ ఫిల్మ్ ఫెస్టివల్‌లో ఉత్తమ తొలి సినిమా బాలనటిగా సుకృతి వేణి బండ్రెడ్డిని అవార్డులు వరించాయి. 11వ నోయిడా ఇంటర్నేషనల్ ఫిల్మ్ ఫెస్టివల్లో ఉత్తమ చిత్రంగా, న్యూఢిల్లి ఫిల్మ్ ఫెస్టివల్‌లో జ్యూరి బెస్ట్ ఫిలింగా, ఉత్త ప్రాంతీయ చిత్రంగా అవార్డులు అందుకోగా, జైపూర్ ఇంటర్నేషనల్ ఫిల్మ్ ఫెస్టివల్ల్ తో పాటు 8వ ఇండియన్ వరల్డ్ ఫిల్మ్ ఫెస్టివల్‌లో బెస్ట్ జ్యూరీ ఫిలింగా గాంధీ తాత చెట్టు అవార్డులు అందుకోవడం విశేషం. ఇవి కాకుండా పలు ఇంటర్నేషనల్ ఫిల్మ్ ఫెస్టివల్స్ నుండి ఈ చిత్రానికి ఆహ్వానాలు అందుతున్నాయి. పర్యావరణ పరిరక్షణ ముఖ్య వుద్దేశంగా తెరకెక్కిన ఈ సందేశాత్మక చిత్రాన్ని ప్రముఖ నిర్మాణ సంస్థలు మైత్రీ మూవీ మేకర్స్, సుకుమార్ రైటింగ్స్‌తో పాటు గోపీ టాకీస్ సంస్థలు ఈ చిత్రాన్ని నిర్మించాయి. నవీన్ ఎర్నేని, వై.రవిశంకర్, శేష సింధు రావులు నిర్మాతలు. పద్మావతి మల్లాది దర్శకత్వంలో రూపొందిన ఈ చిత్రానికి తబితా సుకుమార్ సమర్పకురాలిగా వ్యవహరిస్తున్నారు. ఈ చిత్రానికి సంబంధించిన మరిన్ని వివరాలు త్వరలోనే తెలియజేస్తారు.

## విశ్వంభర కోసం 17 భారీ సెట్టింగులు

మెగాస్టార్ చిరంజీవి హీరోగా త్రిష హీరోయిన్‌గా యంగ్ డైరెక్టర్ వశిష్ఠ తెరకెక్కిస్తున్న భారీ చిత్రం విశ్వంభర. మెగా అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్న ఈ చిత్రాన్ని మేకర్స్ భారీ ఫాంటసీ థ్రిల్లర్‌గా తీర్చిదిద్దుతున్నారు. ఇక ఈ సినిమా కోసం భారీ సెట్టింగ్స్‌ని నిర్మించారు. చిత్ర యూనిట్ ఏకంగా మొత్తం 17 గ్రాండ్ సెట్టింగులు వేసారట. వీటిలోని దాదాపు సినిమా పూర్తవుతుందని తెలిసింది.

ఇప్పటికే షూటింగ్ చాలా మేరకు పూర్తి కాగా మిగతా మొత్తం కూడా ఈ జూలై నాటికి పూర్తవుతుందని సమాచారం. ఆతరువాత పోస్ట్ ప్రొడక్షన్ పనులు, విఎఫ్ఎక్స్‌ని పూర్తి చేసి వచ్చే ఏడాది సంక్రాంతి బరిలో ఈ సినిమాని నిలపాలని మేకర్స్ ప్లాన్ చేస్తున్నారు. ఇక ఈ చిత్రానికి ఎంఎం కీరవాణి సంగీతం అందిస్తుండగా యూవీ క్రియేషన్స్ వారు నిర్మిస్తున్నారు.

Editor,Printer, Publisher & Owner by **Reddy Shekar**,3-184, venkatapur, (m) venkatapur, mulugu dist, 506352, Printed at 16-48
**SS Printers,** (m) mulugu, mulugu. RNI NO:- TELTEL 02048/2021, **E Mail : teenmaardesk@gmail.com, Cell : 9177108128**